TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆదివారం జూలై 14,2024

## పోటీ పరీక్షల వాయిదాకు రోడ్డెక్కిన నిరుద్యోగులు



2




సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం జూలై 14,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# జాబ్ క్యాలెండర్‌కు చట్టబద్ధత

**యూపీఎస్సీ తరహాలో రాష్ట్రంలో ఏటా పోస్టుల భర్తీ  అసెంబ్లీలో సవివరంగా ప్రకటిస్తాం**

**ఈ ఏడాది నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేకుండా చూస్తాం సీఎం రేవంత్‌రెడ్డి**




**అక్షరవిజేత  తెలంగాణ బ్యూరో**

కూకట్‌పల్లి: త్వరలో యూపీఎస్సీ తరహాలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఏటా మార్చి 31లోగా అన్ని శాఖల్లోని ఖాళీల వివరాలు తెప్పించి జూన్ 2న నోటిఫికేషన్లు ఇచ్చి డిసెంబరు 9లోపు భర్తీ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టబద్ధత తీసుకురానున్నామని తెలిపారు. జాబ్ క్యాలెండర్ అంశాన్ని అసెంబ్లీలో సవివరంగా ప్రకటిస్తామని వెల్లడించారు. శనివారం జేఎన్టీయూలో ఏర్పాటు చేసిన ‘నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య’ అనే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ‘ఏఐ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ 2024’ లోగోను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ...ఏటా లక్ష మంది ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసుకొని ప్రపంచంతో పోటీ పడేందుకు వస్తున్నప్పుడు ఆ దిశగా ప్రభుత్వ విధానాలు ఉండాలని భావిస్తున్నామని, అందుకే ఈ కార్యక్రమం ఏర్పాటుచేశామని తెలిపారు.

కళాశాలలు మేధావుల్ని తయారు చేయాలి

“పేదవాడికి విద్య, వైద్యం అందించాలనే ఉద్దేశంతో వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను తీసుకొచ్చింది. గత సర్కారులో కొన్ని పరిణామాలు, దాని ప్రాధాన్యాల వల్ల కళాశాలలకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు బకాయి పడింది. ఈ ఏడాది నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేకుండా చూసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. చార్మినార్, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ, ఈఫిల్ టవర్, న్యూయార్క్ సిటీ, హైటెక్ సిటీ ఇలా అభివృద్ధికి చిహ్నంగా ఏవి చూపించినా అవి ఇంజినీర్లు చేసిన అద్భుతాలే. ఇంజినీరింగ్ కళాశాలలు కేవలం ఉద్యోగాలను సృష్టించే సంస్థలుగా కాకుండా ప్రపంచానికి మేధావులను తయారుచేసే విధంగా ఉండాలి. కొవిడ్ వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే ఫార్మా కంపెనీలు నాలుగు ఉంటే అందులో మూడు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. దీనికి కారణం 1965–1970 కాలంలో ఐడీపీఎల్‌ను వివరాలు 2 పేజీలో

# గంటకో మోసం.. పూటకో వేషం



**కొత్త కొత్త పద్ధతులతో మోసగిస్తున్న సైబర్ నేరగాళ్లు**

**అక్షర విజేత హైదరాబాద్**

అచ్చంగా వారు సీబీఐ లేదా ఈడీ అధికారిలా వ్యవహరిస్తారు. మీ వివరాలన్నీ చెప్పేస్తూ నిజమైన అధికారులే ఫోన్‌కాల్ చేశారేమో అన్నట్లుగా నమ్మిస్తారు. మోసగాళ్లనే అనుమానమే కలగకుండా వ్యవహరిస్తారు. అదంతా నిజమని నమ్మారో ఉచ్చులో చిక్కుకుపోయినట్లే. మీ బ్యాంకుఖాతా ఖాళీ అయిపోయినట్లే. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేస్తారు. కొన్ని వివరాలు చెబుతూ అవన్నీ మీవేనా అని ఆరా తీస్తారు. నిజంగానే బ్యాంకు సిబ్బందే కాల్ చేశారేమోనని నమ్మి వారు అడిగినవన్నీ చెబితే.. క్షణాల్లో మీ ఖాతాలోని నగదంతా ఊడ్చేస్తారు. ఇలా సైబర్ నేరగాళ్లు గంటకో మోసం.. పూటకో వేషం అన్నట్లుగా పేట్రేగిపోతున్నారు. ఎప్పటికప్పుడు నేర విధానాలు మార్చేసుకుంటూ జనం మీద వల విసురుతున్నారు. అందమైన అమ్మాయిలతో వీడియోకాల్స్ చేయించి, సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పెట్టించి యువతను ఉచ్చులోకి లాగి, అందినకాడికి దోచేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సైబర్ మోసాలతో వేలమంది నష్టపోతున్నారు. ఇలాంటి నేరాలపై అవగాహన, వాటి బారిన పడకుండా జాగ్రత్తలు వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడమే దీనికి నివారణ మార్గమని.. సైబర్ నిపుణులు, పోలీసు అధికారులు సూచిస్తున్నారు.

**పార్శిళ్లలో మాదకద్రవ్యాలు ఉన్నాయంటూ బెదిరింపులు**

మేం ముంబయిలోని కొరియర్ కార్యాలయం నుంచి మాట్లాడుతున్నామంటూ ఫోన్ చేస్తారు. మీ పేరుతో విదేశాల నుంచి ఒక పార్శిల్ వచ్చింది.. అందులో మాదకద్రవ్యాలు/ఆయుధాలు, పాస్‌పోర్టులు ఉన్నాయని భయపెడతారు. అవి మీకు ఎలా వచ్చాయో చెప్పాలని బెదిరిస్తారు. కేసు దర్యాప్తు అధికారితో మాట్లాడాలంటూ మరో వ్యక్తిని కాల్‌లోకి తీసుకుంటారు. ఆ వ్యక్తి సీబీఐ/ ఈడీ/ నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో అధికారినంటూ పరిచయం చేసుకుని  మరింత భయపెడతారు. ‘మాదకద్రవ్యాల ముఠాలతో మీకు సంబంధం ఉంది. ఇది తీవ్రమైన నేరం’ అంటూ హడలెత్తిస్తారు. వీడియోకాల్ చేసి విచారణ పేరిట హడావుడి చేస్తారు. కేసు నుంచి బయటపడాలంటే తాము చెప్పిన మొత్తం చెల్లించాలని.. లేకపోతే అరెస్టు తప్పదని కంగారు పెడతారు. ఇదంతా నిజమేనని నమ్మి వారు అడిగినంత సొమ్ము బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేస్తూ అనేక మంది మోసపోతున్నారు. తాజాగా విజయవాడ భవానీపురానికి చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగిని సైబర్ నేరగాళ్ల ఖాతాలకు రెండు విడతల్లో ఏకంగా రూ.32 లక్షలు బదిలీ వివరాలు 2 పేజీలో

# మూడు శాఖలకే రూ.90,000 కోట్లు

**వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్ శాఖలకు అగ్ర ప్రాధాన్యం**

**25 లేదా 27న శాసనసభలో పూర్తిస్థాయి బడ్జెట్**



**అక్షర విజేత హైదరాబాద్**

పస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి రాష్ట్ర బడ్జెట్ సిద్ధమవుతోంది. ఈ నెల 25 లేదా 27న శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ నెల 23న కేంద్రం పార్లమెంటులో 2024–25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెడుతోంది. అందులో రాష్ట్రానికి ఎంత మేర నిధుల దక్కుతాయనే అంచనాల ప్రకారం రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలను ఖరారు చేస్తామని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ హామీలను పక్కాగా అమలుచేసేలా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు కసరత్తు జరుగుతోంది. వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్‌శాఖలకే భారీగా నిధులు దక్కనున్నాయి. వాటికే రూ.90

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న రైతు రుణమాఫీ, రైతుభరోసా, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్‌కు ఈ ఏడాది అధిక వ్యయం చేయనుంది. రుణమాఫీ పథకానికి రుణాల సేకరణ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. రాష్ట్ర బడ్జెట్‌లోనూ ఈ పథకానికి కొంత సొమ్మును కేటాయించే అవకాశాలున్నాయి. రైతుభరోసా (గతంలో రైతు బంధు)కు ఏటా బడ్జెట్‌లో రూ.14 వేల కోట్ల వరకూ కేటాయిస్తున్నందున ఈ ఏడాది కూడా అంతకు వివరాలు 2 పేజీలో

# అనర్హులకూ ఆసరా!

**ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పొందుతున్నట్లు గుర్తింపు**

**5,650 మంది నుంచి సొమ్ము రికవరీకి ప్రభుత్వం చర్యలు**

**అక్షరవిజేత  తెలంగాణ బ్యూరో**

రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉండే పేద కుటుంబాల వారికి అందాల్సిన ఆసరా పింఛన్లు దుర్వినియోగమవుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, ప్రభుత్వ కుటుంబ పింఛను పొందుతున్న వారు సైతం ‘ఆసరా’ పొందుతున్నట్లు వెల్లడైంది. దీనిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణలో బయటపడిన వారికి ఈపింఛను రద్దు చేయడంతో పాటు గతంలో పొందిన మొత్తాన్ని రికవరీ చేయాలని ఆదేశించింది. ప్రభుత్వ నిబంధనల మేరకు తెల్లకార్డు కలిగిన పేద వితంతువులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, బీడీ కార్మికులు, రాళ్లు కొట్టేవారు, చేనేత పనివారు, దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, హెచ్ఐవీ రోగులకు ఆసరా పథకం వర్తిస్తుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి తెల్లరేషన్ కార్డు ఉన్నవారు ఈ పింఛనుకు అర్హులు. ఇటీవల కొందరు ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబీకులు.. పదవీ విరమణ అనంతరం పొందే పింఛన్లతో పాటు.. ఆసరా పింఛన్లు అందుకుంటున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో దానిపై విచారణ జరపాలని రాష్ట్ర



పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)కు ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా సెర్ప్, ఆర్థికశాఖ వద్ద ఉన్న జాబితాలను పరిశీలించగా.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,650 మంది ప్రభుత్వోద్యోగులు తమ రిటైర్‌మెంట్ పింఛనుతో పాటు.. ఆసరా పింఛన్లు అందుకున్న జాబితాలో ఉన్నట్లు వెల్లడైంది. వీరిలో 3,824 మంది ఇప్పటికే చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. మిగతా 1,826 మంది ఇప్పటికీ రెండు పింఛన్లు అందుకుంటున్నట్లు తేలింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 427 మంది రెండేసి పింఛన్లు పొందుతున్నారని అధికారులు నివేదించారు. ఈ జిల్లాలో దాదాపు రూ.2.50 కోట్లు ఆసరా పింఛన్లతో దుర్వినియోగమైనట్లు అక్కడి అధికారులు అంచనా వేశారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా కొన్నేళ్లుగా పలువురు రెండు పింఛన్లు అందుకున్నట్లు వివరాలు 2 పేజీలో

## డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాం



**అక్షరవిజేత  తెలంగాణ బ్యూరో**

తెలంగాణ డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించిందని.. అందులో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. డ్రగ్స్‌ను నియంత్రించేందుకు డీజీపీ నేతృత్వంలో 400 మందితో తెలంగాణ నార్కోటిక్ బ్యూరోను ప్రభుత్వం ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ జేఎన్టీయూ ఆడిటోరియంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో శనివారం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. “రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలే కాకుండా మాదక ద్రవ్యాల్లాంటి పెదధోరణులు ప్రబలుతున్నాయి. మన చేతిలోని సెల్‌ఫోన్ సమాచార వ్యవస్థగానే కాకుండా చాలా సమస్యలకు కారణమవుతోంది. అందుకే చిన్నపిల్లల్ని వాటికి దూరంగా ఉంచాలి. విద్యార్థులకు సోషల్, మోరల్, కమ్యూనిటీ పోలీసింగ్‌ను నేర్పించాలి. ఇక్కడే విద్య, రాజకీయ వ్యవస్థలు బాధ్యత తీసుకొని అవగాహన సదస్సులు నిర్వహించాలి. అందులో భాగంగానే ఈ సదస్సు నిర్వహించాం. ఎన్ఎస్ఎస్ విద్యార్థులూ ఆ బాధ్యతను తీసుకోవాలి. ఎక్కువ ఫీజులు కట్టే వివరాలు 2 పేజీలో

# గంటకో మోసం.. పూటకో వేషం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

### ఇదిగో కేసు.. అదిగో పోలీసులు

మీ పేరుతో విదేశాలకు అక్రమంగా డబ్బులు తరలుతున్నాయి. మాదకద్రవ్యాలు సరఫరా అవుతున్నాయి. మిమ్మల్ని విచారించాలి' అంటూ కాల్ చేస్తారు. వాటితో తమకేం సంబంధం లేదంటే విచారణ పేరిట వీడియోకాల్ చేస్తారు. మీ ఇంటి బయటే సీబీఐ, ఈడీ అధికారులున్నారని, అరెస్టు చేసేస్తారని భయపెడతారు. బ్యాంకు ఖాతాలు సహా ఇతర వివరాలు తీసుకుని వాటిలో నుంచి నగదు తమ ఖాతాల్లోకి మళ్లించుకుంటారు. 'మీరు అశ్లీల వెబ్‌సైట్లు చూస్తున్నారు. మిమ్మల్ని అరెస్టు చేసేందుకు వారంట్‌తో వస్తున్నాం' అని బెదిరించి డబ్బులు కాజేస్తున్న ఘటనలూ ఉన్నాయి. విశాఖపట్నంలో ఇటీవల ఈ తరహా నేరాలు తరచూ చోటుచేసుకుంటున్నాయి.

### సైబర్ నేరం 2

### కేసులంటూ బెదిరించి.. బ్యాంకు ఖాతాల్ని కొల్లగొట్టి

'మేం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయం నుంచి కాల్ చేస్తున్నాం. మీ బ్యాంకు ఖాతా నుంచి అక్రమ లావాదేవీలు పెద్ద ఎత్తున జరిగాయి. మీపై మనీలాండరింగ్ కేసు నమోదైంది' అంటూ ఫోన్ చేసి బెదిరిస్తారు. ఈ కేసులో మీ ప్రమేయం ఉందో లేదో తెలుసుకోవటానికి మీ బ్యాంకు ఖాతాను పరిశీలించాలంటూ వీడియోకాల్ చేస్తారు. మీ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్ సహా వివరాలన్నీ తెలుసుకుని.. ఆ ఖాతాల్లోని నగదు మాయం చేస్తారు. ఫెడెక్స్ కొరియర్ సర్వీసెస్ పేరుతో ఫోన్ కాల్స్ చేస్తూ ఈ తరహా మోసాలకు ఎక్కువగా పాల్పడుతున్నారు. విశాఖపట్నం పరిధిలో ఎక్కువ మంది ఇలాంటి నేరాలకు బాధితులుగా మారారు.

### మీ వ్యక్తిగత వివరాలు చెప్పినంత మాత్రాన నిజమేనని నమ్మొద్దు

ఇలాంటి మోసాల్లో మిమ్మల్ని నమ్మించేందుకు మీ వ్యక్తిగత వివరాలన్నీ చెబుతారు. అవన్నీ నిజమేనని భావించొద్దు.

కస్టమ్స్, సీబీఐ, ఈడీ, నార్కొటిక్ కంట్రోల్ బ్యూరో ఇలాంటి సంస్థల నుంచి మాట్లాడుతున్నామని ఎవరైనా చెబితే కచ్చితంగా అనుమానించాల్సిందే.

దేశంలో ఏ దర్యాప్తు సంస్థ కూడా వీడియోకాల్‌లో విచారించదు. మీ పేరిట వచ్చిన పార్శిళ్లు, కొరియర్లలో మాదకద్రవ్యాలు ఉన్నాయని బెదిరించినా భయపడొద్దు.

ఆ ఫోన్ నంబర్ సహా వివరాలన్నీ నమోదు చేసుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి.

ఎట్టి పరిస్థితుల్లోనూ మీ బ్యాంకు ఖాతాల వివరాలు చెప్పొద్దు. డబ్బులు బదిలీ చేయెుద్దు.

### సైబర్ నేరం 3

### నగ్న వీడియోకాల్‌తో వల.. చిక్కితే విలవిల

తెలియని నంబర్ నుంచి మీకు ఓ వీడియో కాల్ వస్తుంది. లిఫ్ట్ చేస్తే.. అవతలివైపు ఓ అందమైన అమ్మాయి దుస్తులన్నీ విప్పేస్తూ నగ్నంగా కనిపిస్తుంది. వలపు మాటలతో మాయ చేస్తుంది. మిమ్మల్ని నగ్నంగా తయారవ్వాలని ప్రేరేపిస్తుంది. వీటన్నింటినీ నేరగాళ్లు రికార్డు చేస్తారు. ఒక్కసారి వీడియోకాల్ లిఫ్ట్ చేస్తే చాలు.. వెంటనే కట్‌చేసేసినా ఆ కాల్‌లో పడే ఫొటో ఉపయోగించి డీప్ ఫేక్ ద్వారా మీరు నగ్న వీడియోకాల్‌లో మాట్లాడినట్లు సృష్టిస్తారు. అందమైన యువతుల చిత్రాలతో ఉన్న ఫేస్‌బుక్ ప్రొఫైల్స్ నుంచి యువకులకు ఫ్రెండ్ రిక్వెస్టులు పంపిస్తారు. యాక్సెప్ట్ చేస్తే మెసెంజర్‌లోకి వచ్చి పలకరించి, వలపువల విసురుతారు. ఆపై వారి చిత్రాలు, వీడియోల్ని పంపించి రెచ్చగొడతారు. వీడియోకాల్‌లో నగ్నంగా మాట్లాడదామంటూ ఉచ్చులోకి దించుతారు. ఇవతలి వ్యక్తులు కూడా నగ్నంగా వీడియోకాల్‌లో పాల్గొంటే.. ఆ దృశ్యాల్ని రహస్యంగా రికార్డు చేస్తారు. తాము అడిగినన్ని డబ్బులివ్వకపోతే ఆ వీడియోకాల్ రికార్డును సామాజిక మాధ్యమాల్లో పెట్టేస్తామని.. కుటుంబసభ్యులు, స్నేహితులకు పంపిస్తామని భయపెడతారు. పరువు పోతుందనే భయంతో అనేక మంది బాధితులు సైబర్ నేరగాళ్లు అడిగినంత వారి ఖాతాల్లో వేస్తున్నారు. వేధింపులు మరీ ఎక్కువైతే తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసుల్ని ఆశ్రయిస్తున్నారు.

### అపరిచితుల కాల్స్‌కు స్పందించొద్దు

గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్, వీడియోకాల్స్‌కు స్పందించొద్దు. మనం స్పందించకపోయినా పదేపదే వీడియోకాల్స్ చేస్తుంటే ఆ నంబర్‌ను బ్లాక్ చేయాలి.

అపరిచిత మహిళలు ఫోన్ చేస్తే అప్రమత్తంగా ఉండాలి. నగ్నంగా వీడియోకాల్‌లో మాట్లాడదామంటే మరింత అనుమానించాలి.

తెలియని వ్యక్తులు పంపించే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లకు స్పందించొద్దు. వాటిని వెంటనే బ్లాక్ చేయాలి.

### సైబర్ నేరం 4

### ఈకేవైసీ పేరుతో ఖాతాలు ఖాళీ చేసేస్తున్నారు

'ఫలానా బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నాం. మీ ఈకేవైసీ వివరాలు తక్షణమే అప్‌డేట్ చేయకపోతే మీ ఖాతా స్తంభించిపోతుంది. మీ ఫోన్‌కు ఓ లింకు పంపిస్తున్నాం. అందులో మీ ఈకేవైసీ వివరాలన్నీ వెంటనే అప్‌డేట్ చేయాలి' అని ఫోన్ కాల్‌లో కంగారు పెడతారు. ఆ లింక్‌పై క్లిక్ చేశారా.. మీ ఫోన్/ కంప్యూటర్ సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోతుంది. ఈకేవైసీ అప్‌డేట్ కోసం ఆ లింక్‌లో డెబిట్, క్రెడిట్‌కార్డులు, వాటి వెనక ఉండే సీవీవీ నంబర్ నమోదు చేశారా.. మీ బ్యాంకు ఖాతా ఖాళీ అయిపోయినట్లే. వెంటనే ఈ-కేవైసీ అప్‌డేట్ చేయకపోతే మీ సిమ్ బ్లాక్ అయిపోతుందని.. లింకులు పంపి మోసాలకు పాల్పడుతున్నారు.

# అనర్హులకూ ఆసరా!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ఇటీవల కొందరు ప్రభుత్వోద్యోగులు, వారి కుటుంబీకులు.. పదవీ విరమణ అనంతరం పొందే పింఛన్లతో పాటు.. ఆసరా పింఛన్లు అందుకుంటున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో దానిపై విచారణ జరపాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)కు ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా సెర్ప్, ఆర్థికశాఖ వద్ద ఉన్న జాబితాలను పరిశీలించగా.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,650 మంది ప్రభుత్వోద్యోగులు తమ రిటైర్‌మెంట్ పింఛనుతో పాటు.. ఆసరా పింఛన్లు అందుకున్న జాబితాలో ఉన్నట్లు వెల్లడైంది. వీరిలో 3,824 మంది ఇప్పటికే చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. మిగతా 1,826 మంది ఇప్పటికీ రెండు పింఛన్లు అందుకుంటున్నట్లు తేలింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 427 మంది రెండేసి పింఛన్లు పొందుతున్నారని అధికారులు నివేదించారు. ఈ జిల్లాలో దాదాపు రూ.2.50 కోట్లు ఆసరా పింఛన్లతో దుర్వినియోగమైనట్లు అక్కడి అధికారులు అంచనా వేశారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా కొన్నేళ్లుగా పలువురు రెండు పింఛన్లు అందుకున్నట్లు గత నెలలో నిర్వహించిన తనిఖీల్లో తేలింది. వెంటనే వారికి ఆసరా పింఛన్లు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఆ నిధులను వెంటనే వారు ఎప్పటినుంచి 'ఆసరా'లో పేరు నమోదు చేసుకొని దానిని పొందారో.. ఆ మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని నిర్దేశించింది. ఈ మేరకు లబ్ధిదారులకు అధికారులు నోటీసులు ఇస్తున్నారు.

### పక్షవాతంతో బాధపడుతున్న మహిళకు నోటీసులా?: కేటీఆర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పక్షవాతంతో బాధపడుతున్న 80 ఏళ్ల వృద్ధురాలు దాసరి మల్లమ్మకు ఆసరా పింఛను కింద ఇచ్చిన డబ్బులపై ప్రభుత్వం నోటీసు ఇవ్వడం అమానవీయ చర్య అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. "కొత్తగా అనేక పథకాలు ఇస్తామని, ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో హామీలిచ్చారు. చివరికి వృద్ధుల నుంచి పింఛను లాక్కుంటున్నారు. రేవంత్ సర్కారు ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ, వేల మంది ఆసరా పింఛను లబ్ధిదారుల నుంచి డబ్బును ప్రభుత్వానికి చెల్లించాలని నోటీసులిస్తోంది. మల్లమ్మకు ఆసరా పింఛను కింద ఇచ్చిన రూ.1.72 లక్షలను వెనక్కి కట్టాలని నోటీసు ఇచ్చారు. కేసీఆర్ సర్కారు ఇచ్చిన 'ఆసరా' సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం రేవంత్ ప్రభుత్వం దారుణ వైఖరిని మల్లమ్మకు ఆసరా పింఛను కింద ఇచ్చిన రూ.1.72 లక్షలను వెనక్కి కట్టాలని నోటీసు ఇచ్చారు. కేసీఆర్ సర్కారు ఇచ్చిన 'ఆసరా' సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం రేవంత్ ప్రభుత్వం దారుణ వైఖరిని నిరూపిస్తోంది" అని కేటీఆర్ పేర్కొన్నారు.

### ఆమె అనర్హురాలు: ప్రభుత్వం వెల్లడి

పింఛను పొందేందుకు దాసరి మల్లమ్మ అనర్హురాలని ప్రభుత్వం పేర్కొంది. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం బాబుక్యాంపు ప్రాంతానికి చెందిన మల్లమ్మ కుమార్తె రాజేశ్వరి దంతుకూరులో ఏఎన్‌ఎంగా పనిచేసేవారు. 2010లో రాజేశ్వరి మరణించారు. ఆమెకు పెళ్లి కాకపోవడంతో డిపెండెంట్‌గా ఉన్న తల్లి మల్లమ్మకు రూ.20,000 కుటుంబ పింఛనుగా ప్రభుత్వం ప్రతినెలా చెల్లిస్తోంది. మరోవైపు ఆసరా పింఛను కూడా ప్రతినెలా ఆమెకు అందుతున్నట్లు ఇటీవల సర్వేలో తేలింది. అందుకే జూన్ నెల నుంచి ఆమెకు ఆసరా పింఛనును అక్కడి జిల్లా అధికారులు నిలిపివేశారు. గతంలో పొందిన 'ఆసరా' సొమ్ము రికవరీకి చర్యలు చేపట్టారు" అని ప్రభుత్వం వెల్లడించింది.

### అర్హులకే పింఛన్లు: మంత్రి సీతక్క

అర్హులకు పింఛన్లు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క స్పష్టం చేశారు. వృద్ధురాలు దాసరి మల్లమ్మ విషయంలో రెండు రకాల పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వ నిబంధనలు అంగీకరించవని ఆమె శనివారం తెలిపారు. ప్రతిపైసా అర్హులకే దక్కాలన్నది తమ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. "పింఛన్ల పంపిణీలో అక్రమాలను అరికట్టడంతో పాటు ఎప్పటికప్పుడు లబ్ధిదారుల జాబితాను నవీకరిస్తున్నాం. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతూ.. సంక్షేమ ఫలాలు అవసరమైన వారికే దక్కేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తీసుకుంటూ మానవీయకోణంలో పాలన సాగిస్తున్నాం" అని సీతక్క వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతూ.. సంక్షేమ ఫలాలు అవసరమైన వారికే దక్కేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ తీసుకుంటూ మానవీయకోణంలో పాలన సాగిస్తున్నాం'

# జాబ్ క్యాలెండర్‌కు చట్టబద్ధత

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

### అటానమస్ హోదాతో స్కిల్ యూనివర్సిటీ

గత సీఎంలు చేపట్టిన విధానాలతో మనం ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని కోర్సులు ఉండాలి. టీసీఎస్‌తో చర్చించి రూ.2,400 కోట్లతో (86శాతం టాటా సంస్థ, 14శాతం ప్రభుత్వ ఖర్చుతో) 65 ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చబోతున్నాం. తొలుత పైలట్ ప్రాజెక్టును మల్లెపల్లిలో ప్రారంభించాం. అక్కడి నిపుణులు అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఫార్మా, ఐటీ తర్వాత కృత్రిమ మేధ ప్రపంచాన్ని నడిపించబోతోంది. ఈ కోర్సులు విరివిగా రావాలి. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తాం. మా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. కొన్ని రాజకీయ శక్తులు, కోచింగ్ సెంటర్ల యాజమాన్యాలు పోటీ పరీక్షలు వాయిదా వేయాలని నిరుద్యోగులను రెచ్చగొడుతున్నాయి. పదేళ్లుగా ఉద్యోగ నోటిఫికేషన్లు లేవు. ఇప్పుడు పక్కాగా డీఎస్సీ, గ్రూప్ 2, 3 నిర్వహిస్తుంటే వాయిదా వేయాలంటున్నారు. ఏ పరీక్షలూ రాయనివారు దీక్షలు చేస్తున్నారు" అని సీఎం మండిపడ్డారు.

### కొత్త కోర్సుల రూపకల్పన: మంత్రి శ్రీధర్‌బాబు

"జేఎన్టీయూ వేదికగా సాంకేతిక విద్యను ప్రపంచస్థాయిలో పోటీపడేలా తయారు చేయాలనే ఆలోచనా విధానంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పరిశోధనలు, కెమికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రపంచస్థాయి అవసరాలను తీర్చేలా కొత్త కోర్సులు రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. సాఫ్ట్‌వేర్ ఎగుమతుల్లో హైదరాబాద్ మొదటి స్థానాన్ని ఆక్రమించేందుకు అవసరమైన కృత్రిమ మేధలాంటి సాంకేతికతలో ముందుండాలి. ఈ క్రమంలోనే ప్రభుత్వం నగరంలో 200 ఎకరాల్లో ఏఐ సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇందులో ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాలపై చర్చించేందుకు సెప్టెంబరులో అంతర్జాతీయ సదస్సును నిర్వహించబోతున్నాం" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

### బోధనా రుసుంల బకాయిలకు ఓటీఎస్ విధానం!

రాష్ట్రంలో మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.వేల కోట్ల బోధనా రుసుం (ఫీజు రీయింబర్స్‌మెంట్)లను చెల్లించేందుకు వన్ టైమ్ సెటిల్‌మెంట్(ఓటీఎస్) విధానం అమలు చేసేందుకు సర్కారు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయా కళాశాలలకు రూ.7 వేల కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వీటిలో ఇంజినీరింగ్ కళాశాలలకు 70% వరకు చెల్లించాలి. తమకు పెండింగ్ బకాయిలను చెల్లించాలని యాజమాన్యాలు చాలారోజులుగా కోరుతున్నాయి. అయితే, బకాయిలపై ఎవరూ ఊహించని విధంగా ఓటీఎస్ గురించి జేఎన్‌టీయూహెచ్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. మొండి బకాయిలకు సంబంధించి కళాశాలల యాజమాన్యాలు ఓటీఎస్ విధానాన్ని ప్రతిపాదిస్తూ ముందుకొస్తే మంత్రులు భట్టి, శ్రీధర్‌బాబులు సమస్యకు పరిష్కారం చూపే అవకాశముందని ఆయన సూచించారు. అంటే బకాయిపడిన మొత్తంలో కొంత తగ్గించి చెల్లించే అవకాశమున్నట్లు యాజమాన్యాలు భావిస్తున్నాయి. తమ కోసం ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మధ్యాహ్నం నుంచి ఎదురు చూస్తున్నారని, ఇప్పుడు కళాశాలల ప్రతినిధులు మాట్లాడితే ఆలస్యమవుతుందని, అందుకే వారిని 5-10 మందితో ఒక బృందంగా వచ్చే వారం సచివాలయానికి పిలవాలని, అప్పుడు తాను, ఆర్థిక, ఐటీ శాఖల మంత్రులు కూర్చొని సమస్యలను వింటామని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశానికి సీఎం సూచించారు.

# పోటీ పరీక్షల వాయిదాకు రోడ్డెక్కిన నిరుద్యోగులు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

డీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ అభ్యర్థులు శనివారం రాత్రి హైదరాబాద్ చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయం వద్ద మెరుపు ఆందోళనకు దిగారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్టీసీ క్రాస్‌రోడ్డు మీదుగా అశోక్‌నగర్ క్రాస్‌రోడ్డుకు చేరుకున్నారు. వందల మంది అభ్యర్థులు గ్రూప్-2, 3 పోస్టుల సంఖ్యను పెంచాలని, డీఎస్సీని వాయిదా వేయాలని నినాదాలు చేస్తూ బైఠాయించారు. అశోక్‌నగర్ వద్ద ఆందోళనలో.. ఒక యువతి నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేయడంతో ఆమెను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు సరికాదంటూ విద్యార్థులు నినదించారు. ధర్నా కారణంగా అశోక్‌నగర్ ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మరోవైపు డీఎస్సీ వాయిదా వేయాలనే డిమాండ్‌తో ఓయూతోపాటు దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్ వద్ద కూడా నిరుద్యోగులు ఆందోళనలు చేపట్టారు.

# మూడు శాఖలకే రూ.90,000 కోట్లు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి రాష్ట్ర బడ్జెట్ సిద్ధమవుతోంది. ఈ నెల 25 లేదా 27న శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ నెల 23న కేంద్రం పార్లమెంటులో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెడుతోంది. అందులో రాష్ట్రానికి ఎంత మేర నిధుల దక్కుతాయనే అంచనాల ప్రకారం రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలను ఖరారు చేస్తామని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీ హామీలను పక్కాగా అమలుచేసేలా రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించేందుకు కసరత్తు జరుగుతోంది. వ్యవసాయం, నీటిపారుదల, విద్యుత్‌శాఖలకే భారీగా నిధులు దక్కనున్నాయి. వాటికే రూ.90 వేల కోట్లకు పైగా కావాలని అంచనా. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న రైతు రుణమాఫీ, రైతుభరోసా, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్‌కు ఈ ఏడాది అధిక వ్యయం చేయనుంది. రుణమాఫీ పథకానికి రుణాల సేకరణ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. రాష్ట్ర బడ్జెట్‌లోనూ ఈ పథకానికి కొంత సొమ్మును కేటాయించే అవకాశాలున్నాయి. రైతుభరోసా (గతంలో రైతు బంధు)కు ఏటా బడ్జెట్‌లో రూ.14 వేల కోట్ల వరకూ కేటాయిస్తున్నందున ఈ ఏడాది కూడా అంతకు తగ్గకుండా ఇవ్వాలని వ్యవసాయశాఖ కోరుతోంది. మొత్తం వ్యవసాయశాఖకు ఈ ఏడాది రూ.55 వేల కోట్ల వరకూ కావాలనే అంచనాలున్నాయి. ఇందులో రూ.31 వేల కోట్లకు పైగా రుణమాఫీకే ఖర్చుచేయాల్సి ఉంటుంది. ఇక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల్లో ఇప్పటికే చాలా వరకూ పనులు పూర్తయినవి ఉన్నాయి. వాటికయ్యే తక్కువ మొత్తాన్ని ఖర్చుపెట్టి మిగిలిన పనులు పూర్తిచేస్తే కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. ఇలాంటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు దాదాపు రూ.19,500 కోట్లు కావాలని నీటిపారుదలశాఖ ఆర్థికశాఖకు తెలిపినట్లు సమాచారం.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం జూలై 14,2024
హైదరాబాద్

## పాము కాటుకు గురైన ముగ్గురు విద్యార్థులు .



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయం వెనుక ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం మధ్యాహ్నం మూత్ర విసర్జనకు వెళ్ళిన నలుగురు విద్యార్థుల్లో ముగ్గరికి ముగ్గురు పాము కాటుకు గురయ్యారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఓ మెకానిక్ షాపులు పనిచేస్తున్న మైనర్ బాలుడు గోనపాడు గ్రామానికి చెందిన అనిల్ కుమార్, కేటి దొడ్డి మండలం తూర్పు తాండాకు చెందిన సంతోష్ నాయక్, ఐజ మండలం తనగల గ్రామానికి చెందిన అర్జున్ కుమార్, గద్వాల కు చెందిన వీరేంద్ర చార్యులను చైల్డ్ ప్రొటెక్షన్, లేబర్ అధికారులు పట్టుకొని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో వదిలారు. ఈ నలుగురు విద్యార్థులు శనివారం మూత్ర విసర్జనకు వెళ్లారు. అక్కడ పాముకాటు గురి కావడంతో హుటాహుటిన గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థులు క్షేమంగానే ఉన్నట్లు వైద్యాధికారులు తెలిపారు. విద్యార్థులపై ఇంత నిర్లక్ష్యంగా ఉన్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల యాజమాన్యం పై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేసే వ్యాపారం ఆపేసి విద్యా వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి ఏ బి వి పి సురేష్




అక్షర విజేత గద్వాల్ బ్యూరో
తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వన్ని చూస్తుంటే ప్రజాప్రతినిధుల మీద ఉన్నంత దృష్టి విద్యా వ్యవస్థ మీద విద్యార్థుల మీద పెట్టాలని అలాగే రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని అదేవిధంగా విద్యారంగ సమస్యలపై చొరవ తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు...

## స్పోర్ట్స్ అథారిటీ రాష్ట్ర చైర్మన్ ను సన్మానించిన మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య. .



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
భాగ్యనగర్ లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా శివసేన రెడ్డి భాధ్యతలు స్వీకరించి ప్రమాణస్వీకార కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హాజరై శివసేన రెడ్డి ని ఘనంగా సన్మానించి, శు భాకాంక్షలుతెలియజేశారు..అనంతరం వారు మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ యువ క్రీడా రంగంలో రాణించే విధంగా కృషి చేయాలని,గ్రామీణ ప్రాంతాలలో మిని స్టేడియాలు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసేందుకు కృషి చేయాలని శివసేన రెడ్డి కి సరితమ్మ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సురభి ప్రైవేటు మెడికల్ కాలేజ్ వద్ద ఉద్రిక్తత

## కాలేజీ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి,యువజన సంఘాల ఆందోళన







అక్షర విజేత సిద్దిపేట
సురభి మెడికల్ కాలేజ్ వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం పీ.డీ.ఎస్.యు,యూత్ కాంగ్రెస్ ,పివైఎల్ సంఘాల నాయకులు నిర్వహించిన ఛలో సురభి మెడికల్ కాలేజీ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. మెడికల్ కళాశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని,నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న సురభి ప్రైవేటు మెడికల్ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని నాయకులు కాలేజీ ప్రధాన గేటు ముందు బైఠాయించి ఆందోళన నిర్వహించారు.అక్కడే ఉన్న కాలేజీ యాజమాన్యం స్పందించక పోవడంతో కాలేజీ లోపలికి వెళ్లేందుకు యత్నించిన విద్యార్థి సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేసి సిద్దిపేట త్రీ టౌన్ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ మిట్టపల్లి గ్రామంలో ఉన్న సురభి ప్రైవేటు మెడికల్ కళాశాల యాజమాన్యం కాలేజీలో చదువుతున్న వైద్య విద్యార్థుల వద్ద లక్షల్లో ఫీజులు తీసుకుంటున్నారని ,హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాసిరకమైన భోజనం అందిస్తూ ఎంతో మంది విద్యార్థుల అనారోగ్యాలకు కారణం అవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ దశలో ఉన్న కళాశాల భవనంలోనే విద్యార్థులకు తరగతులు బోధిస్తున్నారన్నారు. మొన్నటికి మొన్న పదిహేను మంది వైద్య విద్యార్థుల వీరుపెట్టిన కలుషిత ఆహారం తిని ఫుడ్ పాయిజన్ కి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు.వీటన్నింటికీ సమాధానం చెప్పాలనీ కోరిన విద్యార్థి సంఘాలకు సురభి యాజమాన్యం ఎందుకు సమాధానం చెప్పడం లేదో స్పష్టం చేయాలని ప్రశ్నించారు.అదే విధంగా యూత్ కాంగ్రెస్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు వహబ్ ,పివైఎల్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ సురభి ప్రైవేటు మెడికల్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని,కాలేజీ ఫీజులను నియంత్రించాలని పదిరోజులుగా ఆందోళనలు చేసి,జిల్లా ఉన్నత అధికారులను కలిసిన ఇప్పటి వరకు సంబంధిత కాలేజీ పై చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.తక్షణమే కళాశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు,యూత్ కాంగ్రెస్, పివైఎల్ సంఘాల నాయకులు సాయి ప్రతాప్,సయ్యద్ ఇషాక్, జావిద్,యాదగిరి,ప్రభు కుమార్,ఉదయ్, అజ్మత్ అలి,రాజు, జునేద్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం అందని లబ్ధిదారులు ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి

# జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని అర్హత ఉండి గృహజ్యోతి (200 యూనిట్ల లోపు విద్యుత్తు) పథకం అందని లబ్ధిదారులు ప్రజా పాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. లబ్ధిదారులు ఇల్లు మారినప్పుడు, విద్యుత్తు మీటర్ యూనిక్ సర్వీస్ నంబర్ అనుసంధానంలో లోపాల వల్ల ప్రయోజనాలు పొందలేని వారు వివరాలు సవరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా తప్పులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఏవైనా తప్పులు దొర్లినట్లు అయితే మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో, మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో వివిధ పథకాలకు ప్రజా పాలనలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, కొందరు అర్జీదారులు దరఖాస్తుల్లో తప్పులు పూరించిన యెడల లబ్ధి పొందకుండా ఉన్నారని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రజా పాలన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వీలుగా తప్పులను సరి చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి కింద విద్యుత్ బిల్లు, గ్యాస్ సిలిండర్ కు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అందనట్లు అయితే రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు లు, ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదు తో పాటు ప్రజాపాల సేవా కేంద్రాల వద్దకు వెళ్లి తమ దరఖాస్తులో ఉన్న తప్పులను సరి చేసుకొని అర్హులైన అర్జీదారులు ప్రజా పాలన పథకాల ఫలితాలను పొందవచ్చునని కలెక్టర్ తెలిపారు.

# అధ్వానంగా పారిశుద్ధ కార్మికుల పనులు

**ఇళ్ల ముందే మురుగుతోడేసిన వైనం**

**రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ మురుగు**

**ఇబ్బందులకు గురవుతున్న కాలనీవాసులు**

**దోమల విస్తరణకు నిలయంగా మారిన గంగారం**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
అధ్వానంగా పారిశుద్ధ కార్మికుల పనులు వికారాబాద్ జిల్లా వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 16వ వార్డు గంగారం కాలనీలో శనివారం మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు అధ్వానంగా పనులు నిర్వహించారు. అండర్ డ్రైనేజీ పనుల నిమిత్తం వచ్చిన కార్మికులు అస్తవ్యస్తంగా పనులను ముగించుకొని అండర్ డ్రైనేజ్ మురుగును రోడ్డుమీద పారే విధంగా చేసి వెళ్లిపోయారు. శాంతినికేతన్ స్కూల్ నుండి గంగారం కాలనీకి వచ్చేవారు అటువైపు చూసే జనం ఛీ ఇంత గలీజ్ గానా అంటూ అసహ్యించుకునే పరిస్థితి నెలకొంది. కొందరి ఇండ్ల ముందు మురుగు పారుతుంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య కళ్ళ ముందు కనబడుతున్న అధికారులు మాత్రం



పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. ఒక దిక్కు సీజనల్ వైరల్ జ్వరాలు విజృంభిస్తుండగా కాలనీలో మాత్రం పారుతున్న మురుగును చూస్తే వామ్మో ఇంత దారుణమా అంటూ ముక్కున వేలేసుకునే పరిస్థితి కనబడడం విచారకరం. మురుగుతో దోమలు విస్తరణకు కారణం అవుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పెరుగుతున్న దోమలతో మలేరియా డెంగ్యూ వైరల్ విష జ్వరాలు వస్తుండడంతో కాలనీవాసులు వణికిపోతున్నారు.

**సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి**

మున్సిపల్ కేంద్రంలోని గంగారం కాలనీ తో పాటు మరికొన్ని వార్డులలో పారిశుద్ధం అధ్వానంగా ఉన్నదనే ప్రచారం జోరుగా సాగుతుంది. ఎక్కడ చూసినా అస్తవ్యస్తంగా పనులు నిర్వహిస్తున్నారు. పేరుకుపోయిన మురుగు నీటి వల్ల చెత్తాచెదారంతో వివిధ రకాల వ్యాధులు రావడంతో ప్రజలు సతమతమవుతున్నారు. సీజన్ లో వచ్చే వ్యాధులపై సరిగ్గా లేని పారిశుద్ధంపై వార్డులలో అధికారులు అవగాహన కల్పించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**వార్డు లోనే పడకేసిన పారిశుధ్యం**

వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డులో పారిశుద్ధం పడేసిందనే ప్రచారం లేకపోలేదు. వార్డుల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం జరగడం చెత్తను ఎప్పటికప్పుడు లేదని వాదన వినిపిస్తుంది. దీని కి కారణం అధికారుల లేక పాలకవర్గమా అంటూప్రజల నుండి అసహనం వెల్లువెత్తుతుంది. సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధం మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

విజేత
ఆదివారం జూలై 14,2024

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## దుర్గం సురేష్ గౌడ్ కు ఆత్మీయ పరామర్శ



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
ప్రెస్ క్లబ్ ముగుళ్లపల్లి మండల అధ్యక్షుడు దుర్గం సురేష్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ..చికిత్స పొందుతున్న ఆయనను శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాటూరి రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల మహేందర్ గౌడ్ లు ఆత్మీయంగా పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కేంద్ర ప్రభుత్వం జూన్ 25వ తేదీని సంవిధాన్ హత్య దివాసుగా జరపాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు యాదవ్



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
1975 జూన్ 25వ తేదీన అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించారు ఆ సమయంలో ప్రజల నానా ఇబ్బందులు పడ్డారు రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా ప్రజలను వేధించినందుకు ఆ పేరుతో దినోత్సవం జరపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది ఎమర్జెన్సీ సమయంలో కష్టాల పాలైన వారిని స్మరించుకునే విధంగా సంవిధాన్ హత్య దివాస్ నిర్వహిస్తామని తెలిపారు 1975లో జూన్ 25వ తేదీన అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనలో దేశంలో అత్యాయక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు ఎటువంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు మీడియా గలాన్ని అణగదొక్కారు ఆ చీకటి రోజులకు నిరసనగా ఇకనుంచి జూన్ 25ను సంవిధాన్ హత్య దివాసుగా నిర్వహించాలని నిర్ణయించాం ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను ఆ సమయంలో ఏదిరించి పోరాడడానికి వ్యక్తులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది

## మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని నడిగడ్డ హక్కుల పోరాట జిల్లా చైర్మన్ గొంగుల రంజిత్ కుమార్.

అక్షర విజేత గద్వాల్ బ్యూరో
రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తో భేటీ అయిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.గద్వాల నియోజకవర్గం ప్రస్తుత రాజకీయ పరిణామాలపై మరియు తదితర అంశాలపై లిమాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిమరియు రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ కంటెస్టెడ్ అభ్యర్థి డాక్టర్.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ తోకలిసి చర్చించినట్లు సమాచారం...

## వాసవి క్లబ్ లో ఆషాడ మాసం గోరింటాకు వేడుకలు



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట పట్టణంలో వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో ఆషాడమాసం గోరింటాకు వేడుకలు ఘనంగా జరిపారు. మహిళలు పెద్ద ఎత్తున గోరింటాకు వేడుకల్లో పాల్గొన్నారు. గోరింటాకు చెట్టు గౌరీదేవికి ప్రతిరూపంగా పేర్కొంటూ గోరింట చెట్టు ఇతివృత్తాన్ని తెపారు. వనితా క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి, గందే మంజుల, నీరజ, అనిత, లతా రాణి పాల్గొన్నారు.

## ఉస్మానియా జర్నలిస్తులపై దాడి అమానుషం.



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : ఉస్మానియా యూనివర్సిటీ లో జరుగుతున్నా నిరసనలో ఓ యు పోలీసులు అత్యుత్సాహం పట్ల డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తరుపున జర్నలిస్టులు విచారం వ్యక్తం చేసారు. పోలీస్ లాఠీ దెబ్బలకు నిరసన కారులతో పాటు జర్నలిస్టులపై లాఠీ ఛార్జ్ చేయడం పట్ల జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు అని చెప్పినప్పటికీ ఓయూ పోలీసులు చేసిన చర్యలు దుర్మార్గ, కుట్ర పూరితంగా తలపిస్తుందనీ. పోలీసులు ప్రభుత్వం వైపు నుండి ఏ కఠిన ఆదేశాలు లేకున్నా గత ప్రభుత్వపు ఆనవాళ్లు ఉన్న పోలీస్ అధికారులు కావాలని తమ సిబ్బందిని లాఠీ ఛార్జ్ కు పురాయించినట్లు కనబడుతుందని అటువంటి అధికారులు తమ తప్పుడు విధానాలు మానుకోవాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది. లాఠీ దెబ్బలకు సోమ్మసిల్లీ పడిపోయిన జీ న్యూస్ రిపోర్టర్ శ్రీచరణ్ కు కనీసం చికిత్స చేయించకుండా రోడ్డు పై వదిలేసి వెళ్లిన పోలిసుల పై చర్యలు తీసుకునే వరకు జర్నలిస్టులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతుందని ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వ ఆనవాళ్లు ఉండి ఇటువంటి చర్యలకు పునుకుంటున్న అధికారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది. ఓయూ ఘటనలో గాయాల పాలైన జర్నలిస్తులకు చికిత్సతో పాటు రిపోర్టర్ శ్రీచరణ్ కు పరిహారం ఇవ్వాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం డి మహబూబ్ ఆలీ,ప్రధాన కార్యదర్శి సొగల గౌతం,కోశాధికారి ముక్క సంపత్,వర్కింగ్ ప్రెసిడెంట్ గాందర్ల సాయిబాబా,మెంబర్ మ్రాజ్ నరేష్ డిమాండ్ చేశారు.జర్నలిస్టులు సైతం విధి నిర్వహణలో గుర్తింపు కార్డులు మేడలో ధరించాలనీ. నిరసనలో జర్నలిస్టులు జాగ్రత పాటించాలని అన్నారు.

## కొమురవెల్లి మండల కేంద్రంలో పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం



అక్షర విజేత, కొమురవెల్లి: కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్రిముచ్చాల గ్రామంలో పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం శుక్రవారం రోజున రాత్రి నిర్వహించడం జరిగింది. కొమురవెల్లి ఎస్ఐ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారు, ఎవరెవరితో తిరుగుతున్నారు, వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు ఉంటే ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు యువతి యువకులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. పోలీస్ కళా బృందం కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల పై, మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాలు గురించి, పేకాట ఆడుట వలన కుటుంబలో జరుగుతున్న పరిణామాలను, వరకట్నం వలన జరుగుతున్న సంఘటనలు గురించి, ఈమధ్య జరుగుతున్న ఆత్మహత్యలు గురించి, వృద్ధులైన తల్లిదండ్రులను మంచి చూసుకోవాలి, డ్రైవింగ్ లైసెన్స్, షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, పాటల రూపంలో నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచినారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ పై నమోదైన ఎఫ్ఐ ఆర్ కు వ్యతిరేకంగా నిరసన .




అక్షర విజేత: చింతలపూడి/ఏలూరు
ఆంధ్రప్రదేశ్ సీనియర్ దళిత ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ పై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, కూటమి శాసనసభ్యుడు రఘురామకృష్ణంరాజు తప్పుడు ఫిర్యాదుతో గుంటూరు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయటం ఇందుకు నిదర్శనమని అంబేద్కర్ ఇండియా మిషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు వాసే ఆనంద్ దుయ్యబట్టారు. సునీల్ కుమార్ తన ఉద్యోగ ధర్మం నిర్వర్తించారు కానీ, ఎవరిపైన కక్షపూరితంగా వ్యవహరించలేదని, మీకు ఏమైనా రాజకీయ కక్షలు ఉంటే రాజకీయంగా తేల్చుకోవాలి కానీ ఇలా ప్రభుత్వ అధికారులపై కక్ష సాధించటం సరికాదని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం, దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడుతున్న వ్యక్తి సునీల్ కుమార్ అని, దళితుల ఎదుగుదల గిట్టని రఘురామకృష్ణం రాజు కక్షపూరితంగా తప్పుడు కేసు పెట్టారని వెంటనే ఎఫ్ ఐ ఆర్ విత్ డ్రా చేసుకొని సునీల్ కుమార్ కు పోస్టింగ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసే ఆనందుతోపాటు జిల్లా నాయకులు ఎయిమ్ సభ్యులు పాల్గొన్నారు.


## గద్వాల ఎమ్మెల్యే ని సన్మానించిన చిరంజీవి యువత





అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు జమ్మన్న మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్ మురళి, సీనియర్ నాయకులు సత్యం రెడ్డి, బోయ జమ్మన్న చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు రఘు చిరంజీవి యువత జిల్లా ఉపధ్యక్షులుబషీర్ చిరంజీవి యువత సీనియర్ అభిమాని పరుశ గంజిపేట చిరంజీవి యువత జిల్లా కోశాధికారి సిద్దు చిరంజీవి యువత జిల్లా ప్రధాన కార్యదర్శి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతోనే మన సరితమ్మ



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
పని చిన్నదే.ఎన్నో ఏళ్లుగా పెండింగ్.ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన అమ్మ...అని వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రజా పాలనలో పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నాం..రేవంతన్న అండగా, ప్రతి రోజూ వచ్చే నా గద్వాల నియోజకవర్గ ప్రజలకు తోడుగా ఉంటూ పని చేస్తున్నా...ఇక మీద కూడా చేస్తూనే ఉంటా.రేవంతన్న ప్రజా పాలన.పేదల ముఖాల్లో చిరునవ్వు

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
ఆదివారం జూలై 14,2024
హైదరాబాద్

# మొదలైన ఆషాడ పాండురంగ స్వామి ఉత్సవాలు



అక్షర విజేత గజ్వేల్:(మర్కుక్ )
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం భవనందాపూర్ గ్రామంలో శ్రీ పాండురంగ ఆశ్రమంలో 93వ ఆషాడ ఉత్సవాలు ఈనెల 16, 17,18 వ తేదీలలో జరగనున్నాయి. ఈ ఉత్సవాలని ఆశ్రమ పెద్దలు గురువులు అప్పల సత్యనారాయణ శర్మ, అప్పల విఠల్ శర్మ, అప్పల రసరాజ శర్మ,మదునూరి వెంకటరామ శర్మ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి అని అన్నారు. శనివారం రోజున శ్రీ శ్రీ యతీవర భావానంద భారతి స్వామి వారి పాదుక పూజ అభిషేకం,పుష్పార్చన పూజలు చేయడం జరిగిందన్నారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి 17వ తేదీ రోజున తొలిఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి విశిష్ట పూజలు అఖండ భగవనామము కార్యక్రమాలు జరుగుతాయని పండితులు వెంకట రామశర్మ అన్నారు. దాదాపు 300 గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు రామనామ జపం చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు అని ఆలయ పండితులు చెప్పారు. 18వ తేదీ రోజున ద్వాదశి అన్నపూజ అఖండ అన్నప్రసాద ఉతరణ కార్యక్రమం జరుగును అని ఆశ్రమ పూజారులు తెలిపారు.

# 14 మొబైల్ ఫోన్లు అప్పగింత





అక్షర విజేత, నిజామాబాద్ క్రైం: నగరంలోని 1వ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు ఫోన్లు అప్పగించారు. శనివారం పోలీస్ స్టేషన్ లో 14 మొబైల్ ల ను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ట్రేస్ చేసి సంబంధిత బాధితులకు తిరిగి అప్పగించినట్లు ఎస్ హెచ్ వో విజయ్ బాబు తెలిపారు. వీటి విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. 1వ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్, బస్టాండ్, మార్కెట్ తదితర రద్దీ ప్రాంతాలలోని మొబైల్ దొంగతనాలు ఎక్కువ జరుగుతాయని జాగ్రత్తగా ఉండాలని సూచించారు.





# ఖమ్మం నగరంలో 25వ డివిజన్లో డ్రైనేజీ సమస్యల గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు డివిజన్ కార్పొరేటర్ వినతి పత్రం.



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
నగరంలో స్థానిక మున్సిపాలిటీ కార్పొరేషన్ లో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు డివిజన్లో డ్రైనేజ్ సమస్యల గురించి వినతి పత్రాన్ని సమర్పించారు . వర్షాకాలం వస్తే డివిజన్లో అద్దంకి వారి వీధి మరియు రిక్క బజార్ ఏరియాలో మోకాళ్ళ లోతు నీరు చేరి ఇళ్లల్లోకి వెళ్తుందని ఆ ప్రాంతంలో నివసించే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని కావున డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించి రోడ్డు వెడల్పు తగిన ఎత్తు పెంచాలని కోరారు . మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తారని అలాగే డివిజన్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురమ్మని అన్నారని 25వ డివిజన్ కార్పొరేటర్ పేర్కొన్నారు . ముత్యాలమ్మ గుడి జంక్షన్ నుండి రిక్కాబజార్ వరకు రోడ్డు కేవలం 10 అడుగుల నుండి 15 అడుగలు మాత్రమే ఉన్నది . కాని చుట్టు ప్రక్కల రోడ్డులు పాకబండ బజార్ , ముస్తఫానగర్ , చర్చికాంపౌండు మొదలుగు రోడ్లు వెడల్పు చేయడం వలన 25వ డివిజన్ నందు రోడ్డు వెడల్పు తక్కువ అయి వచ్చివెళ్ళు వాహనములకు బాగా ట్రాఫిక్ అయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు . అంతేకాకుండా అట్టి రోడ్డు నందు రెండు మూడు స్కూల్ ఉండటం వలన ట్రాఫిక్ ఇంకా ఇబ్బందిగా మారి ప్రజలు మరియు ప్రయాణీకులు అసౌకార్యమునకు గురి అవుతున్నారు . సదరు విషయముపై గతములో అనగా 2006వ సంవత్సరములోనే సదరు రోడ్డు అనగా పురపాలక సంఘం నుండి రిక్కా బజార్ ద్వారా ముత్యాలమ్మ గుడి జంక్షన్ వరకు 33 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు మంజూరు కొరకు ఆర్.సి నెం: 01/1967/ ఆర్డబ్ల్యూ/0807 తేది: 12-09-2006న నోటీసు యిచ్చియున్నారు . అట్టి నోటీసును ప్రజలు అందరూ అంగీకరించి సదరు రోడ్డుకు ఇష్టపూర్వకముగా సంతకములు చేసియున్నారు . టౌన్ ప్లానింగ్ వారు వారు గత కొన్నిరోజుల క్రితం మార్కింగ్ చేసియున్నారు . కావున తమరు సదరు విషయమును పరిశీలించి రి క్కాబజార్ నుండి ముత్యాలమ్మ గుడి సెంటర్ వరకు 33 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును వెడల్పు చేయగలరని కోరుచున్నాము.

# ఎన్టీఏ రద్దు చేయాలి

**... నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి**
**... స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి**
**... 15న రాష్ట్ర వ్యాప్త నిరసనలు**
**...ఏఐఎస్ఏ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసెన్ జిత్**




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నీట్ విద్యార్థులకు న్యాయం చేసి ఎన్టీఏ రద్దు చేయాలని, తెలంగాణ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రసెన్ జిత్ డిమాండ్ చేశారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐసా జాతీయ నేతలు ప్రసెన్ జిత్, బీహార్ పాలిగంజ్ మాజీ ఎమ్మెల్యే సందీప్ సౌరబ్, సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తో కలిసి ఆయన మాట్లాడారు. నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్టీఏ రద్దు చేయాలని, తెలంగాణ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జులై 15న రాష్ట్రవ్యాప్తంగా నిరసనకు పిలుపునిచ్చారు.

**ఐసాను బలోపేతం చేయాలి : ఎమ్మెల్యే సందీప్ సౌరవ్**

తెలంగాణ రాష్ట్రంలో ఐసాను బలోపేతం చేయాలని ఆ సంఘం జాతీయ మాజీ కార్యదర్శి పాలిగంజ్ ఎమ్మెల్యే సందీప్ సౌరవ్ అన్నారు. రెండు రోజులుగా జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర సదస్సు రాష్ట్ర ప్రతినిధుల సమావేశాలు శనివారం ముగిసాయి. 1990 దశలో ప్రత్యేక పరిస్థితి దేశ పరిస్థితుల్లో ఐసా విద్యార్ధి సంఘం ఏర్పాటు చారిత్రాత్మకమైందని తెలిపారు. నూతన ఆర్థిక విధానాలు అమలు ప్రారంభ సమయంలో, మత విభజన రాజకీయాలు దేశాన్ని కుదిపేసిన సమయంలో, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం కోసం, విద్యార్థి లోకానికి దిశ దశ మార్గ నిర్దేశం చేస్తూ ఐసా ఆవిర్భవించిందని గుర్తు చేశారు. మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా విద్యా ఉపాధి కోసం, ప్రజల ప్రజాస్వామిక హక్కులు డిమాండ్ల సాధన కోసం సంఘం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకులు ఉదయ్ కిరణ్, ఐసా రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, అల్లి సాగర్, జ్వాలా, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సేవ కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం

# ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా కలవవచ్చు

# అక్రమాలకు పాల్పడే వారు మానుకోవాలి




అక్షర విజేత. మెదక్
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నూతన ఎస్.పి గా వచ్చిన ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.ని జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ మహేందర్ పుష్ప గుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వందనం స్వీకరించి జిల్లా ఎస్.పి గా బాధ్యతలు స్వీకరించడమైనది. 2016 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన ఉదయ్ కుమార్ రెడ్డి, ఇంతకు ముందు హైదరబాద్ సిటి సౌత్ వెస్ట్ జోన్ ఎస్.పి గా పని చేసి ప్రస్తుతము మెదక్ జిల్లా ఎస్పి గా పదవి భాద్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి , మాట్లాడుతూ తాను ప్రజల సేవ కోసం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలవవచ్చనని అన్నారు. అలాగే జిల్లాలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే మానుకోవాలని లేదంటే అట్టి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు ఉంటాయని ప్రజా శాంతికి ఎవరైనా భంగం కలిగించాలని చూస్తే ఉరుకునేది లేదని శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు చేపడతాం. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లను సందర్శిస్తా. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటా. నేరాలు కట్టడి చేసేందుకు నిఘా సారిస్తాం. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు. చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మహిళల పై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం వారి కోసం షీ టీమ్ ద్వారా మహిళలు,యువతుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతాం, నేరాల అదుపనకు రాత్రి వేళల్లో పెట్రోలింగ్,గస్తీ ముమ్మరం చేస్తాం. విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని మరింత పటిష్టం చేస్తాం.సంఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తాం. రౌండ్ ది క్లాక్ పోలీసింగ్ వ్యవస్థను మరించి పటిష్టం చేస్తాం అని అన్నారు. తరచుగా నేరాలు చేసే వారు తమ పద్దతి మానుకుని సమాజంలో మంచిగా బతకాలని అలాగే ప్రజలు పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం,సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తగు సేవలు అందించడంలో ముందుండాలని ప్రజలందరికీ పోలీస్ వ్యవస్థ పై నమ్మకం విశ్వాసం కలిగేలా విదులు నిర్వహించాలని బాధితులతో మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లా కు వచ్చిన నూతన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిని మెదక్ సబ్ డివిజన్ డిఎస్పి డాక్టర్ రాజేష్ , తూప్రాన్ సబ్ డివిజన్ డిఎస్పి వెంకట్ రెడ్డి,సైబర్ సెల్ డిఎస్పి ఎస్ఆర్.సుభాష్ చంద్ర భోస్ ,ఏ.ఆర్ డిఎస్పి ఎస్ఆర్.రంగ నాయక్,జిల్లా సిఐలు ఆర్.ఐ లు, ఎస్.ఐ లు ఏ.ఆర్ ఎస్.ఐ లు డి.పి.ఓ సిబ్బంది కలవడం జరిగినది.

## . స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర తిమ్మప్ప స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు



అక్షర విజేత గద్వాల్ బ్యూరో

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రము లో స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర తిమ్మప్ప స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి జన్మదిన మహోత్సవం పురస్కరించుకొని గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందడం జరిగింది.

ఎమ్మెల్యే దంపతులకు వేద పండితులు ఆశీర్వాదం ఇచ్చి శాలువా కప్పి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు

ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ రెడ్డి, అజయ్, చంద్రశేఖర్ రెడ్డి, రాముడు. ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభానికి విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే



అక్షరవిజేత, దేవరకొండ

చింతపల్లి మండల కేంద్రంలో ప్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ప్రెస్ క్లబ్ ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు పల్లె రవి కుమార్,మండల మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి,వైస్ ఎంపీపీ యాది గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ నారి,సదానంద్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యేను బదనాం చేయడం సరికాదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు



అక్షర విజేత కొండపాక

ఇటీవల కొండపాక మండలం దమ్మక్క పల్లి గ్రామంలో రైతు ఆత్మహత్య ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పై రుద్దడ%శీ% సరైంది కాదని కొండపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు ఖండించారు పేద ప్రజలకు ఆపద వస్తే ముందుండి నేనున్నానని చేయూతనిచ్చే మాజీ ఎమ్మెల్యేను ఓర్వలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజల కష్టాలను తెలుసుకుని ఆదుకోవంలో ఆయనకు ఏ నాయకులు సాటిరారని కొనియాడారు గజ్వేల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ముందుకు పోతున్న ఆయనను ఆపేందుకు గిట్టారని వారు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మోద్దన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, యువజన అధ్యక్షులు పర్శరాములు, దుద్దెడ తాజా మాజీ సర్పంచ్ మహాదేవ్ గౌడ్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు సిద్దులు వార్డు నరేశ్,కనకయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

### కీర్తిశేషులు అండాలమ్మ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం

### చందంపేట మాజీ పిఎసిఎస్ చైర్మన్ జాలా నరసింహారెడ్డి



అక్షరవిజేత, దేవరకొండ

చిత్రియాల గ్రామంలో యశోద హాస్పిటల్ హైదారాబాద్ లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ వారి ఆద్వర్యంలో కీర్తిశేషులు అండాలమ్మ వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు మన ప్రియతమ నాయకులు జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి పేద ప్రజలకు ఉచిత మందులు పంపిణీ చేశారు జాలే బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో మా ఊరిలో వైద్య రంగంలో మా అమ్మ నాన్నలు చేసిన సేవలు చూసి ఇంత పెద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది నేను జన్మించిన ఈ ఊరిని అభివృద్ధి పథంలో నడిపియలనుకున్న సమయంలో నా మిత్రుడు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆహ్వానం మేరకు ప్రత్యేక రాజకీయాల్లోకి రావడం జరిగింది ఆయన నాయకత్వంలో చిత్రియాల గ్రామానికీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది మన ఎమ్మెల్యే. బాలు నాయక్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తుచేయడం జరిగింది ఇక ముందు కూడా చేస్తా ముఖ్యంగా యువత ఉన్నతమైన స్థానాలకు ఎదిగి పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయాలనీ పిలుపునిచ్చారు అనంతరం హరితహారంలో పాల్గొని మొక్కలు నాటి దాదాపుగా రెండు వేల మందికి అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ డాక్టర్ల బృందం లయన్స్ క్లబ్ వారి బృందం వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు జాలే బ్రదర్స్ గ్రామ ప్రజలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన మెదక్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ బీరయ్య.

### గురుకుల పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారి బీరయ్య.




అక్షర విజేత. రామాయంపేట

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎలుకలు,కుక్కలు స్వైర విహారం చేసి సుమారు 20 కరిచిన ఎలుకలు మంది విద్యార్థులను ఎలుకలు కరవడం జరుగుతుందని

దీంతో స్పందించిన అధికారితోపాటు విద్యార్థిని తల్లిదండ్రులు సుమారు 600 మంది తరలివచ్చి పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేస్తూ విద్యార్థినిల తల్లిదండ్రులు వచ్చారు.మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని స్థానిక సంక్షేమ గురుకుల పాఠశాలను మెదక్ జిల్లా కోఆర్డినేటర్ బీరయ్య వచ్చి పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల కళాశాల,పాఠశాల చుట్టు తిరిగి ముళ్లపోదలు, సెప్టిక్ ట్యాంక్, వచ్చే పైపులు అసంతృప్తి వ్యక్తం చేశారు.దీంతో పైపులైన్లు చెత్త పరిసరాలు వెంటనే బాగు చేయాలనిపిల్లల తల్లిదండ్రులు అధికారులను ఆదేశించారు.వెంటనే స్పందించిన అధికారి మూడు రోజుల్లోగా హాస్టల్ కళాశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామన్నారు. పాఠశాల, కళాశాల విజిట్ కోసం రావడం జరిగిందన్నారు. వెంటనే పరిసరాలు శుభ్రం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై వెంటనే కాంట్రాక్టర్, ఇద్దరు అటెండర్ లను బదిలీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారిని డిమాండ్ చేశారు. ఈ విషయంలో చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.వెంటనే పరిసరాలు శుభ్రం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై వెంటనే కాంట్రాక్టర్, ఇద్దరు అటెండర్ లను బదిలీ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రలు అధికారిని డిమాండ్ చేశారు. ఈ విషయంలో చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.హాస్టల్ విద్యార్థులతో వంట గదిలో చపాతి చేయించడం గిన్నెలు కడిగించడం, కోడిగుడ్ల పుచ్చులు తీయడం, బియ్యంలో సన్న ఇసుక రావడం జరుగుతుందని దీంతో విద్యార్థులు భోజనం చేయలేకపోతున్నారనిఆరోపించారు. రీజినల్ కోఆర్డినేటర్ బీరయ్యతో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పాఠశాలలోఎన్నో సీసీ కెమెరాలు ఉన్నాయని చెప్పడం మాత్రమే కానీ అక్కడ ఒక్క కెమెరా అక్కడ ఒక కెమెరా కూడా లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. హాస్టల్లో చెప్పరాని సమస్యలు ఉన్నాయని వారు ఆరోపించారు.వెంటనే సమస్యలు పరిష్కరిస్తారని అధికారి చెప్పడంతో తల్లిదండ్రులు వెళ్లిపోయారు.

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తో భేటీ అయిన గట్టు మండలం సర్పంచ్ సంఘాల .

### మాజీ అధ్యక్షులు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



అక్షర విజేత గద్వాల్ బ్యూరో

హైదరాబాద్ లోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని వారి నివాసంలో గట్టు మండలం సర్పంచ్ సంఘాల మాజీ అధ్యక్షులు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు భేటీ అయ్యారు. వారిద్దరూ ప్రస్తుత గద్వాల్ నియోజకవర్గ రాజకీయ పరిమాణాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మోనేష్, నూరు పాషా,తిరుమలేష్,ఎల్లం దొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు...

## రాజన్నను దర్శించుకున్న మెదక్ ఎంపీ- రఘునందన్ రావు



అక్షర విజేత వేములవాడ

శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. మెదక్ ఎంపీ రఘు నందన్ రావు. స్వామివారి మండపం లో అర్చకులు ఆశీర్వచనం చేసిన అనంతరం ఆలయ ఏ ఈ ఓ ప్రతాప నవీన్, బి. తిరుపతిరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ అనంతరం సిరిగిరి శ్రీరాములు లడ్డు ప్రసాదము అందజేశారు,

## త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థినికి దేవా ఆర్థిక ప్రోత్సాహం



అక్షర విజేత కొండపాక

పేదరికం విద్యకు అడ్డు రాకూడదని పేదరికంలో ఉన్న విద్యార్థిని ఆదుకోనీ, విద్యార్థులను చదువులో ప్రోత్సహించాలని దుద్దెడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బొజ్జ రాజు అన్నారు. శనివారం దుద్దెడ ప్రభుత్వ పాఠశాలలో చదివి త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన దుద్దెడ గ్రామానికి చెందిన పబ్బోజు విజయలక్ష్మి-ఆచారీ ల కూతురు పబ్బోజు రక్షితకు దుద్దెడ ఉద్యోగుల సంఘం(దేవా) రూ .10 వేల 5 వందల ఆర్థిక సహాయం అందించారు. ఇటీవలే పదోన్నతులు పొందిన దేవా సభ్యులైన పొన్నం శ్రీనివాస్,గున్నాల శ్రీనివాస్ లను దేవా సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు బొజ్జ రాజు మాట్లాడుతూ పేదరికాన్ని జయించి ఉన్నతంగా చదివి బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం హర్షించదగిన విషయమని తెలిపారు. అలాగే ఈ విద్యార్థినిని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. అనంతరం రక్షిత కు దేవా సభ్యుడు కుకునూరుపల్లి విద్యుత్ శాఖ ఏఈ తాళ్ల రాజేంద్రప్రసాద్ రూ.2 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవా సభ్యులు తాళ్ల రాజేంద్రప్రసాద్, రాధాకృష్ణ, బింగి భాస్కర్, బాకి ప్రభాకర్, ఈశ్వర్, హరికిషన్, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుంటే చంపేస్తాం.






అక్షర విజేత: జడ్చర్ల:
మిడ్జిల్ మండలం వాడియాల గ్రామానికి చెందిన బీర్ల రమేష్, బెల్లె బీరయ్య, వాడియాల గ్రామంలో ఉన్నటువంటి దుందుభి వాగు నుంచి, ఎలాంటి అనుమతులు లేకుండా, రాత్రి వేళల్లో వారి ట్రాక్టర్లతో గత కొన్ని నెలలుగా ఇసుక ను తరలిస్తున్నారు. దీనిని గమనించిన గ్రామ ప్రజలు బైకులపై మిడ్జిల్ వెల్జల్ ప్రధాన రహదారి అయిన వేముల గేటు వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను అడ్డుకోగా ఇసుక ట్రాక్టర్ యజమానులైన రమేష్ బీరయ్యలు ట్రాక్టర్ ను అడ్డుకున్న వ్యక్తులతో అడ్డ వస్తే చంపుతాము అని మా మోటార్ సైకిల్ ని ఉద్దేశపూర్వకంగా వారి టాక్టర్ తో ఢీ కొట్టి మమ్మల్ని గుద్ది చంపుదామని ప్రయత్నించినారు. ప్రమాదం తప్పి మోటార్ సైకిల్ పైనుంచి రోడ్డు క్రిందకు పడిపోవడంతో ట్రాక్టర్ ని బైక్ పైనుంచి ఎక్కించుకొని వెళ్లిపోయారు. ఈ సంఘటనలో మధు అనే వ్యక్తికి తీవ్ర గాయాలు అయినాయి. మోటార్ సైకిల్ ధ్వంసం అయింది.దుందుభి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న యజమానులు వ్యాపారస్తుల పై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి.

## అవధానవిద్యకు మెదకు సీమ పుట్టినిల్లు

### -ప్రముఖ అష్టావధాని డాక్టర్ బోచ్కర్ ఓం ప్రకాశ్



అక్షర విజేత కొండపాక
కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం లో శ్రీ విజయ దుర్గ మాత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ కవి బండకాడి అంజయ్య గౌడ్ అష్టావధానం చేశారు.సమావేశానికి అధ్యక్షత వహించిన ఓం ప్రకాశ్ మాట్లాడుతూ అష్టకాల నరసింహ రామశర్మ గుమ్మనగారి లక్ష్మి నరసింహ శర్మ అష్టావధానం ప్రక్రియను సామాన్యుడి చెంతకు తీసుకువెళ్ళారని తెలిపారు.గౌరీభట్ల రామకృష్ణ కవి అవధాన కళా వికాసానికి పలువురిని ప్రోత్సహించారని శతావధాని జి.ఎం.రామశర్మ ప్రపంచ తెలుగు మహాసభల లో సిద్ధిపేట కీర్తి ప్రతిష్టలుచాటి చెప్పారన్నారు.పృచ్ఛకులుగా వర్కోలు లక్ష్మయ్య,ఉస్మాన్, గొల్లపల్లి రఘురామశర్మ మిట్టపల్లి పరశురాములు. గండికోట కోటిలింగ శర్మ . మచ్చ అనురాధ. ఉంద్రాళ్ళ రాజేశం. మంచినీళ్ల సరస్వతి. బాల సరస్వతి తదితరులు ప్రసంగించారు అనంతరం బండ కాడ అంజయ్య గౌడ్ ను అతిథులను ట్రస్ట్ సభ్యులు హరినాధ శర్మ గట్టు విట్టల్ నరసింహారెడ్డి మరియాల రవీందర్ తిరుపతిరెడ్డి మాకు చంద్రశేఖర్ సత్కరించారు తదితరులు పాల్గొన్నారు



## రామకృష్ణ విద్యాలయంలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం.



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం నగరంలో స్థానిక గుట్టల బజార్ శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఈరోజు కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం వేడుకగా జరిగింది . అభయా ఫౌండేషన్ హైదరాబాద్ వారు రీగల్ రెక్నా పర్డ్ అనే కార్పొరేట్ సంస్థ సౌజన్యం తో ఖమ్మం లోని వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స వారి ప్రోత్సాహం తో శ్రీ రామకృష్ణ విద్యాలయం పాఠశాల కు కంపుటర్ ల్యాబ్ ను స్పాన్సర్ చేశారు . ముఖ్య అతిథి అయిన శ్రీ బాలచంద్ర విద్యార్థులను ఆచార్యులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆట పాట గేయం అభినయం ద్వారా విద్య నేర్పించే విధానాన్ని వివరిస్తూ మాట్లాడారు , విద్యార్థులు సమాజంలో ఎదురవుతున్న సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశం గురించి అభయా భవిత లోని 10 అంశాల ద్వారా వివరించారు . పాఠశాల అధ్యక్షులు గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం లో పిల్లలకు విలువల తో కూడిన విద్య తో పాటు గా సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన , అందులోనూ కంప్యూటర్ విద్య ఎంతో అవసరం అని అందుకు పిల్లలకు తక్కువ ఖర్చు తో కంప్యూటర్ విద్య ను కూడా అందించేందుకు సహకరించిన అభయ ఫౌండేషన్ , రీగల్ రెక్నార్డ్ , విహె సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు . బాలచందర్ బెరుకు తొణుకు లేని మాట , పెద్దలతో పెద్దవాడిగా , పిల్లలతో పిల్లవాడిగా మారిన తీరు , సంకోచం లేని ముందు చూపు వారి నుంచి నేర్చుకోవాలి అని , ఈ కంప్యూటర్ ల్యాబ్ కంటే ముందరే వారి అమూల్యమైన రచన కంపాస్ అనే పుస్తకం పాఠశాల లైబ్రరి కి పంపారు . అందులో పిల్లల లో ఉండే ఎన్నో సమస్యలు వాటికి పరిష్కారాలను వివరించిన తీరు ఎంతో స్ఫూర్తి దాయకం అని పాఠశాల ప్రధానాచార్యా సంతోష గౌతం అన్నారు . ఈ కార్యక్రమం లో ఖమ్మం విభాగ్ అధ్యక్షులు గోంగూర వెంకటేశ్వరరావు , పాఠశాల కార్యదర్శి శ్రీనివాసరావు , విభాగ్ కార్యదర్శి వేమవరపు సుబ్బారావు , ప్రబంధ కారుని సభ్యులైన అశోక్ , అచ్యుత్ , యుగేందర్ , చరణ్ , మోతుకూరి నారాయణ , తెలంగాణ నారాయణ పాఠశాల అధినేత చెంద్రశేకర్ , పోషకులు , పూర్వ విద్యార్థులు , ప్రబంధకారిణి సభ్యులు పాఠశాల ఆచార్య బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## భవిష్యత్ మనదే... నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని బాసు హనుమంతు నాయుడుకు సూచించిన కేటీఆర్

అక్షర విజేత గద్వాల్ బ్యూరో
త్వరలో గద్వాల్ నియోజకవర్గానికి వచ్చి,కార్యకర్తలు అందరిని కలుస్తాబిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆంజనేయులు గౌడ్ తో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు హైదరాబాద్ నంది నగర్ లోని కేటీఆర్ నివాసం నందు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ను ఆంజనేయులు గౌడ్ తో కలిసి, సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు...అనంతరం,గద్వాల్ నియోజకవర్గం రాజకీయ పరిమాణల పై,మరియు నియోజకవర్గ సమస్యల పై ఇరువురు చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బాసు హనుమంతు నాయుడికి దిశ నిర్దేశం చేశారు.భవిష్యత్తు మనదేనని... నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా నిలవాలని బాసు హనుమంతు నాయుడుకు కేటీఆర్ సూచించారు.త్వరలో గద్వాల్ నియోజకవర్గానికి వచ్చి కార్యకర్తలు అందరిని కలుస్తానని బాసు హనుమంతు నాయుడు కి తెలిపారు.అంతక ముందు కేటిఆర్ కు పూలే బొకేను బాసు హనుమంతు నాయుడు అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మోనేష్, నూరు పాషా,తిరుమలేష్, ఎల్లం దొడ్డి రాజు నాయుడు,రాజగోపాల్, బి.నాయుడు,బాసు గోపాల్, భీమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.....

## ఖమ్మం నగరంలోని 60 డివిజన్లలో పాలనపై సర్వే




అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
యాంకర్... ఆర్డిఐవో సంస్థ ద్వారా ఖమ్మం నగరంలోని 60డివిజన్లలో పాలనపై సర్వే నిర్వహిస్తున్నామని ఆసంస్థ చైర్మన్ నామా కార్తిక్ తెలిపారు... ఖమ్మం నగరంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం కార్పోరేషన్‌లోని 60డివిజన్లలో పాలన తీరుపై సర్వే చేస్తామన్నా రు... ఖమ్మం నగరం అబివృద్ధికి ఎలాంటి పాలన అందిచాలో ప్రజల నుంచి సమాచారం సేకరిస్తామన్నారు.. కా ర్పోరేటర్ అవేలబులిటితో పాటు సానిటైజేషన్, ట్రాపిక్ , వాటర్ సప్లై వంటి వాటిపై సర్వే నిర్వహిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ నామ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈరవత్రి అనిల్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ను రాష్ట్ర రాజధాని లోని ఆయన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, తో పాటు ఆర్మూర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరవత్రి అనిల్ మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఆర్మూర్ నియోజకవర్గానికి మరింత కృషి చేయాలని వారు కోరారు. బాల్కొండ నియోజకవర్గంకు చెందిన నేతలకు, నాయకులకు కార్పొరేషన్ పదవులు నలుగురికి అందించడం అభినందనీయమని వారు కొనియాడారు. జిల్లాకు ప్రత్యేక హెూదాలు కల్పించిన సీ.ఎం. రేవంత్ రెడ్డికి ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులతోపాటు, కాంగ్రెస్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## మానాల మోహన్ రెడ్డిని సన్మానించిన ఆర్మూర్ ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు వినయ్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ రాష్ట్రసహకార యూనియన్ లిమిటెడ్ రాష్ట్ర చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డికి రాష్ట్ర రాజధానిలోని ఆయన కార్యాలయం లో శనివారం ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, తో పాటు ఆర్మూర్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానాల మోహన్ రెడ్డి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. జిల్లాలో మానాలమోహన్ రెడ్డి రెండవసారి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి జిల్లాలో పార్టీ బలపేతం చేయడం, పార్టీలకతీతంగా, రాజకీయాలకతీతంగా, ఇతర పార్టీల నాయకులనే కాకుండా, కాంగ్రెస్ కు దూరమైన వారిని సైతం దగ్గర చేసుకొని పార్టీ బలోపేతం చేసి, జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధిక సంఖ్యలో గెలవడానికి తనదైన శైలిలో కృషి చేశారని వారు కొనియాడారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో ఆర్మూర్ నియోజకవర్గానికి మరింత కృషి చేయాలని వారు విన్నవించారు. ఈ సన్మాన కార్యక్రమంలో నిజాంసాగర్ మాజీ చైర్మన్ యాల సాయి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్, పట్టణ మున్సిపల్ చైర్మన్ వన్నెల్ దేవి అయ్యప్ప శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను బాయ్, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయిబాబా గౌడ్, ఆర్మూర్ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, ఆర్మూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సపల్లి జీవన్, నందిపేట మండలాధ్యక్షులుమహిపాల్, డొంకేశ్వర్ మండల అధ్యక్షులు భూమేష్ రెడ్డి, లిఫ్ట్ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు భోజ రెడ్డిలు పాల్గొన్నారు.






# మర్కుక్ మండలంలో వివిధ వ్యాపారస్తుల కమిటీ ఏర్పాటు




అక్షర విజేత గజ్వేల్: (మర్కుక్ )
సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండలంలో వివిధ వ్యాపారుల యాజమాన్యం ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. చిరు వ్యాపారుల సముదాయంలో షాప్స్ అసోసియేషన్ మండలి ఏర్పాటు చేయగా పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరిమైపాల్ ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు ఉప్పరి మైపాల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న దుకాణాల యాజమాన్యానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కొనియాడారు.అదే విధంగా తమకు ఎటువంటి ఆపద వచ్చిన సకాలంలో పరిష్కరిస్తానని తమ వంతు సహాయాన్ని కూడా చేస్తానని హామీ ఇచ్చాడు.
ఈ కార్యక్రమంలో వివిధ దుకాణాల షాప్స్ యజమానులు, రాళ్ల బండి ఆంజనేయులు, మర్కుక్ నాగరాజు, చేబర్తి రాజు, స్టూడియో నర్సింలు , లింగని బిక్షపతి,దుబ్బాసి బాలకృష్ణ, రాజు, బత్తిని ప్రభాకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి అసత్య ఆరోపణలు చేస్తున్న ఆముదాల మల్లారెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి:
పల్లా రాజేశ్వర్ రెడ్డి దగ్గర డబ్బులు తీసుకొని చిల్లర రాజకీయాలు చేస్తున్న అముదాల మల్లారెడ్డి వైఖరి మార్చుకోవాలని, మా నాయకుడు డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. ఆముదాల మల్లారెడ్డి నీకేమైనా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవహించిండా, భూ కబ్జాలు చేసిండని విమర్శలు చేస్తున్నారు. ఇప్పటి వరకు మీ దగ్గరికి ఒక్క భాదితుడైనా వచ్చిండా మీ దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించండి. గత పదేళ్లుగా ప్రజాసమస్యల మీద మత్తడి భూమి ఆక్రమమణకు వ్యతిరేకంగా మా నాయకునితో పోరాటాలు చేసినపుడు మీకివన్ని కనపడలేదా చందాల దందాలు చేసి బినామీల పేర్ల మీద ఆస్తులు కూడబెట్టుకున్న మీరా మా నాయకున్ని విమర్శించేది. ఖబడ్దార్ సిపిఎం నాయకుల్లారా, ఉనికిలో లేని పార్టీల నాయకులతో కలిసి చిల్లర రాజకీయాలు చేస్తే త్వరలోనే తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. బినామీల పేర్ల మీద భూములు కొనడానికి నీకు డబ్బులు ఎక్కడి నుండి వచ్చాయో ప్రజలకు చెప్పాలి. జనగామ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతూ కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులు తెస్తున్న మా నాయకున్ని చూసి ఓర్వలేక ఎక్కడ ప్రజల్లో తమ ఉనికి కోల్పోతామనే భయంతో మీరు చేస్తున్న తప్పుడు ఆరోపణలను ప్రజలు గమనిస్తున్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రజా సమస్యల పైన పోరాడాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో ఐనాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, సనాది భాస్కర్, శ్రీనాథ్ రెడ్డి, ఎండీ జౌర్, తాటికొండ సదానందం, మామిడాల నాగరాజు, రాయకం ప్రభాకర్, బండి శ్రీనివాస్, మేడిచెల్మి రాకేష్, రేకులపల్లి సాయికుమార్, ఎండీ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు కిందపడి హెూంగార్డ్ ఆత్మహత్య



అక్షర విజేత, నిజామాబాద్ క్రైం:
నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే హెూంగార్డు సంపత్(43) శనివారం తెల్లవారుజామున రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హెూంగార్డు సంపత్ శనివారం వేకువజామున విధులకు వెళ్తున్నానని ఇంట్లో వారికి చెప్పి బయటకు వచ్చిన సంపత్ 4 గంటల ప్రాంతంలో ఎక్స్ ప్రెస్ రైలు కిందపడి బలవన్మరణకి పాల్పడినట్లు పేర్కొన్నారు. ఎల్లమ్మగుట్టకు చెందిన సంపత్ కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. అయితే సంపత్ గత కొంత అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు, దాంతోపాటు అప్పుల బాధ తీవ్రం కావడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని కుటుంబీకులు తెలిపారు.

# ఖమ్మం నగర అభివృద్ధిపై కార్పొరేటర్లు అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం



అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారు, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య గారు, మేయర్ నీరజ గారితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఖమ్మం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర అభివృద్ధి పై కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరం. అందంగా, పరిశు భ్రంగా, అందరికి ఆమోదయోగ్య%శీ%గాఉండాలన్నారు. విద్య, వైద్యం, ప్రశాంతత ఉంటుందని అన్ని వర్గాలకు భరోసా కలగాలన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రయినేజి సాధిస్తానన్నారు. నగరంలో మంచి గాలి, సురక్షిత త్రాగునీరు, మంచి రోడ్లు, మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఇండ్లు నిర్మించుకొని, ఇంకనూ ఇంటి నెంబర్లు లేని ఇండ్లకు నిబంధనల మేరకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. పనులకు అధికారులు వెంటనే స్పందించాలని, వారి పరిధిలోని పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. వర్షాకాలం కనుక శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లు, వీధులు పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని, డ్రయినేజ్ లు ఎక్కడా బ్లాక్ కాకుండా, నీరు నిల్వకుండా వుండేలా చూడాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండ చూడాలని, పైప్ లైన్ లీకేజీలు ఉంటే, వెంటనే నియంత్రించలన్నారు.

# భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు

## రామకోటి రామరాజు సేవలు అమోఘం

## కృష్ణాలయ అధ్యక్షులు యెలగందుల రాంచెంద్రం



అక్షర విజేత గజ్వేల్:
శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు, స్వామి శేషవస్త్రాలను శనివారం నాడు కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రాంచంద్రం బాలమణి దంపతులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రామకోటి రామరాజును కృష్ణాలయం అధ్యక్షులు యెలగందుల రామచంద్రం ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నాడు. నేడు రామకోటి రామరాజు రామ నామమే ఎక లక్ష్యంగా భావించి చేస్తున్న సేవ అమోగమన్నాడు. అయన సేవకు భక్తిరత్న జాతీయ పురస్కారం రావడం ఆనందంగా ఉందన్నాడు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటిఆర్ తో గద్వాల నాయకులు భేటీ...



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
నేడు హైదరాబాద్ లోని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటిఆర్ ని వారి నివాసంలో గట్టు మండలం సర్పంచ్ సంఘాల మాజీ అధ్యక్షులు, జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు భేటీ అయ్యారు...ఈ సందర్భంగా ప్రస్తుత గద్వాల నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు.అనంతరం కేటిఅర్ మాట్లాడుతూ కష్టకాలల్లో పార్టీకి అండగా ఉన్నావారిని ఎవరిని బిఅర్ఎస్ పార్టీ మరువబోదని రానున్న ఎన్నికల్లో బీసిలకీ అవకాశం ఇస్తామని ఈ నెల 22వ తేదీన గద్వాలకు వస్తానని హామీ ఇచ్చినట్లు బాసు హనుమంతు నాయుడు తెలిపారు..ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆంజనేయ గౌడ్,కుర్వ విజయ్ కుమార్, మోనేష్,తిరుమల్,నూర్ ఫాష,బాసు గోపాల్,ఎల్లందోడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది జీవన్ రెడ్డికి శాలువ తో సత్కారం



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రముఖ న్యాయవాది జీవన్ రెడ్డి జిపిగా నియమితులైన కార్యక్రమంలో కోర్టు ఆవరణలో వారిని కలిసి శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. వారు గత 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేసినందుకు పార్టీ వారిని గుర్తించి జిపిగా నియమించినందుకు ఎంతో సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసు అంజయ్య సిద్దిపేట అర్బన్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిమి బిక్షపతి కాంగ్రెస్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు ప్రముఖ న్యాయవాది రోహిణి రెడ్డి కాంగ్రెస్ నాయకులు నెంబర్లు మల్లేశం న్యాయవాదులు సత్యనారాయణ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని జీవన్ రెడ్డి ని ఘనంగా అభినందించారు

# డీజీపీ ని కలిసిన అంబాల మహేష్ గౌడ్



అక్షర విజేత, కొమురవెల్లి:
తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన జితేందర్‌ను బీసీ సంఘర్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబాల మహేష్ గౌడ్ శనివారం డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణా రాష్ట్ర నూతన డీజీపీగా భాద్యతలు స్వీకరించిన జితేందర్ తనదైన శైలిలో శాంతి భద్రతలను నెలకొల్పాలని మహేష్ గౌడ్ ఆకాంక్షించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషిస్తుందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

# రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ ను కలిసిన మంజె మల్లేశం



అక్షర విజేత, కొమురవెల్లి:
నూతనంగా రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రియాంక అలా ను శనివారం హైదరాబాద్ లోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు టి పీసీసీ ఫిషర్ మెన్ కమిటీ జనరల్ సెక్రటరీ మంజె మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందించారు. మత్స్యకారుల సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు మల్లేశం తెలిపారు. చేప పిల్లల పంపిణీకి టెండర్లు వేయాలని కమిషనర్ కు చెప్పమని అయన సూచించారు. పలు అంశాల పట్ల సానుకూలంగా స్పందించిన కమీషనర్ ప్రియాంక ఆలా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఎటువంటి సమస్యలు ఉన్నప్పటికీ నేరుగా వారి దృష్టికి తీసుకురావచ్చునని ఆమె తెలిపినట్లు మల్లేశం చెప్పారు.

## శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : సెలవుల్లో తరగతులు నడిపిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ పట్టణంలో వినాయకనగర్ కాలనీలో శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవుల రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్నారని ఎంఇఓ కు ఫోన్ లో ఫిర్యాదు చేయడంతో ఎంఈవో తరగతులను వెంటనే మూసివేయలని హెచ్చరించారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న పాఠశాలలో మీ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విద్యార్థులను ఇళ్ళకు పంపించడం జరిగింది. ఈ ఆందోళనలో విద్యార్థి సంఘాలు టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్, గిరిజన విద్యార్థి సంఘం జైత్రాం రాథోడ్, టి.యస్.యఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంఆర్ సీ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ లోని అన్ని జిల్లాలోని మండల కేంద్రంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గాలిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఎంఈవో కార్యాలయంలో మొత్తం 467 కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు 22 సంవత్సరాలుగా పని చేస్తున్నామని తమ సర్వీసును పరిగణలోకి తీసుకుంటూ ఉద్యోగ భద్రత కల్పించాలని, మండల స్థాయి మెసెంజర్ లను గతంలో మాదిరిగా ఆఫీసు సబార్డినేటర్ గా తిరిగి కొనసాగించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం అందించాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2022 సంవత్సరం నుంచి పని చేస్తున్నామని ఉద్యోగ భద్రత లేదని, తమ సర్వీసును గుర్తించి గతంలో ఆఫీస్ సబార్డినేట్ లు గా మారుస్తూ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. గతంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో మెసెంజర్ల వేతనం రూ.7500 నుంచి 14203కు పెరిగిందని దానిని అమలు చేయాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలోజి ల్లా అధ్యక్షులు గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అప్సర్ లు ఉన్నారు.



# కార్డెన్స్ సెర్చ్ నిర్వహించిన మహాదేవపూర్ పోలీస్

అక్షర విజేత, మహదేవపూర్:
మహాదేవపూర్ మండల పరిధిలోని బెగ్లూరు గ్రామంలో మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్, కాలేశ్వరం ఇన్చార్జి ఎస్ఐ చక్రపాణి మరియు పలిమెల ఎస్సై తమాషారెడ్డి ఆధ్వర్యంలో శనివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిషేధిత పదార్థాలైన గుట్కా గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు చేపడతామని తెలిపారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మైనర్లకు నడిపేందుకు వాహనాలను ఇవ్వద్దని , ఒకవేళ ఇస్తే వాళ్ళ తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని, అలాగే నెంబర్ ప్లేట్లు లేని 19 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో పోలీసులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదగా కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

అక్షరవిజేత, ముస్తాబాద్
ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విచ్చేశారు. మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్ లో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను 76 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ముస్తాబాద్ మండలానికి సంబంధించిన 76 చెక్కులను వచ్చాయని అన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ ఒకవైపు అభివృద్ధి మరోవైపు పరిగెత్తే లక్ష్యంగా 6 గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ , సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ఆర్డీవో రమేష్, తాసిల్దార్ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి నర్సింలు, దొనుకుల కొండయ్య, కొప్పు రమేష్, కొండల్




రెడ్డి,దిటి నర్సింహులు, సద్ది మధు,తోట ధర్మేందర్, వివిధ గ్రామాల గ్రామ శాఖలు అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

### . . . కృష్ణవేణి విద్య సంస్థల చైర్మన్ రాజు సంగని వెల్లడి



అక్షర విజేత, మోర్తాడ్ : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, తల్లిదండ్రులు పిల్లలకు జన్మనిస్తే ఉపాధ్యాయులు వారిని సమాజంలో ఉన్నత స్థాయి వృత్తిలో రాణించేలా, దేశానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, అందుకే ఉపాధ్యాయులను తల్లిదండ్రుల తర్వాత, భగవంతుని తర్వాత గురువుగా భావించేది ఉపాధ్యాయులేనని,కృష్ణవేణి విద్య సంస్థల చైర్మన్ రాజు సంగని అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం కృష్ణవేణి విద్య సంస్థలలో ఉపాధ్యాయులకు శిక్షణ తరగతుల శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. విద్యా సంస్థల చైర్మన్ రాజు సంఘాని మాట్లాడుతూ మనం కూడా తమ తల్లిదండ్రులు చిన్న వయసులో చదివించడం వల్ల ఇప్పుడు ఉపాధ్యాయులుగా ఈ స్థాయికి చేరామన్నారు. ఉపాధ్యాయులు అప్పటి విద్య బోధన వాళ్ళే మనం కూడా నేటి ఉపాధ్యాయులుగా ఎదగామన్నారు. ఉపాధ్యాయులు బోధన చేస్తూ వివిధ రంగాలలో స్థిరపడ్డారని ఆయన సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆశతో తమతమ పిల్లలను పాఠశాలలకు పంపిస్తున్నారని, తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకూడదని, తల్లిదండ్రుల ఆశాల మేరకు మెరుగైన విద్యా బోధన చేసి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చిన్న స్థాయి నుండే విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో పాటు, మంచి విద్యాని బోధించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్య సంస్థల ఇంచార్జి డైరెక్టర్లు ఎల్. శ్రీనివాస్ రెడ్డి, గీత,అకాడమీకి డైరెక్టర్ మురళి శ్రీవాస్తావా,విజయ్ సారధి,జోనల్ మేనేజర్ సంపత్ కుమార్,పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భానుచందర్,ఆకుల లక్ష్మణ్,మెట్పల్లి,రుద్రంగి,బాల్కొండ కృష్ణవేణి పాఠశాలల ప్రిన్సిపాల్స్ విజయ్ కర్తన్,హరినాథ్,గీత,ఉపాధ్యాయుల బృందం, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం నగర అభివృద్ధిపై కార్పొరేటర్లు అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం





అక్షర విజేత ఖమ్మం టౌన్ :-
ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారు, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య గారు, మేయర్ నీరజ గారితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఖమ్మం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర అభివృద్ధి పై కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరం. అందంగా, పరిశుభ్రంగా, అందరికి ఆమోదయోగ్య%శీ%గాఉండాలన్నారు. విద్య, వైద్యం, ప్రశాంతత ఉంటుందని అన్ని వర్గాలకు భరోసా కలగాలన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రయినేజి సాధిస్తానన్నారు. నగరంలో మంచి గాలి, సురక్షిత త్రాగునీరు, మంచి రోడ్లు, మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఇండ్లు నిర్మించుకొని, ఇంకనూ ఇంటి నెంబర్లు లేని ఇండ్లకు నిబంధనల మేరకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. పనులకు అధికారులు వెంటనే స్పందించాలని, వారి పరిధిలోని పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. వర్షాకాలం కనుక శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లు, వీధులు పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని, డ్రయినేజ్ లు ఎక్కడా బ్లాక్ కాకుండా, నీరు నిల్వకుండా వుండేలా చూడాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండ చూడాలని, పైప్ లైన్ లీకేజీలు ఉంటే, వెంటనే నియంత్రించలన్నారు.



## మద్యం సేవించి వాహనాలను నడపరాదు ధారూర్ ఎస్సై వేణుగోపాల్ గౌడ్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

మద్యం సేవించి వాహనాలను నడపరాదని ధారూర్ ఎస్సై వేణుగోపాల్ గౌడ్ అన్నారు. శనివారం,అది వారాలలో అనంతగిరి కొండ పర్యాటక స్థలానికి పర్యాటకులు రద్దీగా వస్తూ ఉంటారని, పర్యాటకులు అనంతగిరి కొండ దిగువ ప్రాంతంలో మద్యం సేవించి పర్యాటకులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యాటకులు వచ్చి అనంతగిరి అందాలను ఆస్వాదించాలని, మద్యం సేవించి వాహనాలను నడప రాదని అన్నారు. ధారూర్ ఎస్సై తమ సిబ్బందితో కలిసి అనంతగిరి కొండ దిగువ భాగాన వాహనాలను తనిఖీలు చేశారు.

## ఆషాడ ఉత్సవాలకు ముస్తాబైన నల్ల పోచమ్మ దేవాలయం



అక్షర విజేత.రామయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ఆషాడ బోనాలు ఉత్సవాలకు నల్ల పోచమ్మ దేవాలయం ముస్తాబయింది ఆషాడ మాసం పురస్కరించుకొని రెండవ ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆషాడం బోనాలు ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటులు చేశారు నల్ల పోచమ్మ దేవాలయంలో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు ఆదివారం ఉదయం నుండే ప్రత్యేక పూజలు సాయంత్రం బోనాలు ఊరేగింపు కార్యక్రమంలో నిర్విస్తామని నేర్వ్యెపులు తెలిపారు

## బాలికపై అత్యాచారం చేసి చంపిన మైనర్ల దిష్టిబొమ్మ దహనం.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా పరిటాల మండలం ముచ్చుమర్రి కి చెందిన ఐదేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన ముగ్గురు మైనర్ ర్ నిందితుల దిష్టిబొమ్మను వనపర్తి జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌక్ లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఆధ్వర్యంలో దహనం చేశారు. గల్లంతైన బాలిక శవాన్ని వెంటనే కనుగొనాలని, మైనర్లను కఠినంగా శిక్షించాలని, హోంమంత్రి వంగలపూడి అనిత నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, డివిజన్ కార్యదర్శి వంశీ, ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ ఎత్తం మహేష్ మాట్లాడారు. జూలై ఏడవ తేదీన ముచ్చు మర్రి పార్కులో ఆడుకుంటున్న ఐదేళ్ల మైనర్ బాలికను గ్రామానికి చెందిన ముగ్గురు మైనర్లు అపహరించి అత్యాచారం చేసి గొంతు నిలిమి చంపి కాలువలో పడవేశారన్నారు. నిందితులు విచారణలో అంగీకరించారన్నారు. వారం రోజులు కావస్తున్న బాలిక శవాన్ని కనుగొనలేదన్నారు. అధికార యంత్రాంగం గాలింపు వేగం పెంచి బాలిక మృతదేహాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు. బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే మహిళలపై పిల్లలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయని విమర్శించారు. రాష్ట్ర హోం మంత్రి ఒక మహిళ ఉన్నప్పటికీ బాలిక గుర్తింపులో తీవ్ర జాప్యం జరగటం దారుణమన్నారు. నైతిక బాధ్యత వహించి హోం మంత్రి వంగలపూడి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ నాయకులు ఎత్తం విష్ణు, చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్, గణేష్, చరణ్, అశోక్, బన్నీ, బాలు, శివ మహిళా నాయకురాలు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర హోం మంత్రి ఒక మహిళ ఉన్నప్పటికీ బాలిక గుర్తింపులో తీవ్ర జాప్యం జరగటం దారుణమన్నారు. నైతిక బాధ్యత వహించి హోం మంత్రి వంగలపూడి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నైతిక బాధ్యత వహించి హోం మంత్రి వంగలపూడి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## మురుమూరు గ్రామంలో వైద్య శిబిరం



అక్షర విజేత వాజే డు

ములుగు జిల్లా వాజేడు మండలం మురుమూరు గ్రామపంచాయతీలో గ్రామాలు బిజినపల్లి మరియు మురుమూరు జెడ్ లోప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కొమరం మహేంద్ర గారి ఆదేశాల మేరకు ప్రగల్లపల్లి పల్లె దవాఖాన వైద్య అధికారి గ్యానస గారు ఆధ్వర్యంలోగ్రామాలలో ఇంటింటి సర్వే డ్రై డే కార్యక్రమం మరియు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందిజ్వరం వచ్చిన వ్యక్తులకు ఆర్డిటి పరీక్షలు రక్తపుత సేకరణ చేయడం జరిగిందిగ్రామస్తులకు గ్యానస గారు వర్షాకాలం వచ్చే వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మీ ఇళ్లలో నిలువ ఉన్న నీరుని పారబోయాలని జ్వరం వచ్చినచో వైద్యశాలకు రావాలని గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగిందిబిజినపల్లి గ్రామంలో పరీక్షించుకున్న వారు 32. గర్భవతులు.2 రక్తపూత సేకరణ4. ఆర్డిటి పరీక్షలు.4.మొరుమూరు పరీక్షించుకున్నవారు39. గర్భవతులు.6బాలింతలు1. రక్తపూత సేకరణ.5 మలేరియా నిర్ధారణ పరీక్షలు కూడా చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వైద్యాధికారి గ్యానస గారు హెల్త్ సూపర్వైజర్స్. వెంకటరమణ. కోటిరెడ్డి ఏఎన్ఎంరాజేశ్వరి ఆశా కార్యకర్తలు అరుణ. ప్రసన్న లక్ష్మి మరియు అంగనవాడి టీచర్లు గ్రామస్తులుపాల్గొనడం జరిగింది.

## ఏరియా ఆసుపత్రి రోగులకు పోషక విలువగల ఆహారం అందించాలి.

### -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, గోపాలకృష్ణ



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

నాణ్యత, పోషక విలువలు గల ఆహారాన్ని రోగులకు అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. రోగులకు పెడుతున్న భోజనం, కూరగాయలు, స్టాకు చేసిన నిత్యవసర సరుకులను పరిశీలించారు. భోజనం పెడుతున్న ఏజెన్సీ నిర్వాహకులతో నాణ్యమైన భోజనం పెట్టాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రోగులకు అన్నం, చపాతి మాత్రమే ఇస్తున్నారన్నారు. బలవర్ధకమైన బియ్యం, తాజా కూరగాయలతో ఆహారం సిద్ధం చేసి పెట్టాలన్నారు. ప్రతి రోగికి 300 గ్రాముల అన్నం లేదా రెండు చపాతీలు మాత్రమే ఇస్తున్నారని తినగలిగినన్ని పెట్టాలన్నారు. ప్రస్తుతం వండుతున్న బియ్యం పోషక విలువలపై అనుమానం ఉందన్నారు. నిలువచేసిన నిత్యవసర సరుకుల్లో ధనియాల పాకెట్లపై పెన్నుతో ఎమ్మార్పీ, తేదీలు రాశారన్నారు. తయారీ తేదీ, ఎక్స్పైరీ డేట్ పాకెట్లపై లేదన్నారు. ప్యాకింగ్ చేసిన సరుకులనే వాడాలన్నారు. వాటిపై మానిఫ్యాక్చరింగ్, ఎక్స్పైరీ తేదీలు ఉన్నవే కొనాలన్నారు. ప్రతిరోజు తాజా కూరగాయలను కొనాలన్నారు. హాస్పిటల్లో రోగులకు పెట్టె ఆహారం తాజాగా, శుభ్రంగా ఉండాలని వడ్డించే సిబ్బంది పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు భోజనం ప్రతిరోజు తనిఖీ చేయాలని కోరారు. సరైన చర్యలు చేపట్టకుంటే సిపిఐ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న.. సామేలు



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఇనపనూరి ఆనందరావు మరియమ్మ దంపతుల కుమార్తె తేజస్విని ఓణీల వేడుక శనివారం అత్యంత వైభవంగా బంధువుల నడుమ నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన తెలుగుదేశం నాయకులు దోమందుల.సామేలు చిరంజీవి తేజస్విని ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. వీడితోపాటు విచ్చేసిన సహచర తెలుగుదేశం జిల్లా నాయకులు తోర్లపాటి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు మేకలు రమేష్, కొంపటి శ్రీనివాసరావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు

## అల్లాపూర్ లో యాంటీ లార్వా సర్వే నిర్వహించారు.



అక్షర విజేత పిట్లం.

అల్లాపూర్ గ్రామం లోని పిట్లం ఆరోగ్య కేంద్రం నుండి ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామం నందు ఇంటి సర్వే చేయించి అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి రక్త నమూనాలు సేకరించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందుల పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామమంతా యాంటీ లార్వా సర్వే చేయడం జరిగింది శుభ్రత పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. మోరీలు గుంతలు నీటి నిలువ లేకుండా చేయించాలని జిల్లా కేంద్రం నుండి వచ్చిన సిబ్బంది యాంటీ లార్వా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు 95 చూడడం జరిగింది 26 ప్రజలకు రక్త నమూనా పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రోహిత్ కుమార్ సబ్ యూనిట్ ఆఫీసర్ సుధాకర్ సార్, శివయ్య ,హెచ్ ఈ ఓ భూమయ్య, సూపర్వైజర్ ప్రిసిల్లా, యశోద ,సిస్టర్స్ లక్ష్మి అంజలి ,సద్గుణ, ఎమ్ ఎల్ హెచ్ పి, సాయిబాబా ,హెల్త్ అసిస్టెంట్ విజయ్ కుమార్ మరియు ఆశలు పాల్గొన్నారు.

## ప్రగతి ధర్మారంలో పోచమ్మ బోనాలు.

### రెడ్డి పరివార్-ప్రగతి ధర్మారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు.

### మండల మాజీ.ఎంపీపీ వైస్ ప్రెసిడెంట్ ప్రవంతి సిద్ధరామిరెడ్డి.



అక్షర విజేత. రామయంపేట

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి గ్రామంలో పోచమ్మ బోనాలు పండుగ ప్రారంభమవుతుందని రెడ్డి పరివార్ ఆధ్వర్యంలో జరుగుతుందని ప్రగతి ధర్మారం రెడ్డి పర్వార్ సంఘం నాయకులు, మండల మాజీ ఉపాధ్యక్షురాలు ప్రవంతి సిద్ధరామ్ రెడ్డి తెలిపారు. ఈ పోచమ్మ బోనాలకు భక్తులు తరలిరావాలని కోరారు.

## ఖమ్మంలో నూతన జోష్ అలోకాస్ బంగారం షోరూం ప్రారంభం. నగరంలోని వైరా రోడ్డు లో






అక్షర విజేత ఖమ్మం టౌన్ :-

ఈరోజు నూతన జోష్ ఆలుకాస్(%జీశీం చాశ్రీబనిఝం%) బంగారం షోరూం ప్రారంభించిన తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు పాల్గొన్నారు. నగర మేయర్ పునకోల్లు నీరజ, సాదు రమేష్ రెడ్డి, ,కమర్తపు మురళి, తుపాకుల ఏలగొండ స్వామి,మల్లిదు జగన్,ఖాదర్ బాబా,తాత రఘురాం,సింగు రాజయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# మొహరం, పీర్ల పండుగ కు ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని

### మహేశ్వరం సిఐ  సిహెచ్ వెంకటేశ్వర్లు కి వినతి పత్రం ఇచ్చిన  నియోజవర్గం అధ్యక్షుడు అబ్దుల్ సమీర్




అక్షర విజేత మహేశ్వరం
మొహర్రం పీర్ల పండుగ కు పోలీసు బందోబస్తు కల్పించాలని మహేశ్వరం  సిఐ కి వినతి పత్రం ఇచ్చిన మైనార్టీ సోదరులు తేదీ 13 జూలై 2024 శనివారం  మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ హెచ్ వెంకటేశ్వర్లు కి మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ సమీర్, ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈనెల 16 17 తేదీల జరిగే మొహర్రం పీర్ల పండుగ కు బందోబస్తు కల్పించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్య తీసుకోవాలని పోలీసు వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మొహర్రం పీర్ల పండుగ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ జలాలుద్దీన్ . మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా . బిఆర్ఎస్ మహేశ్వరం పట్టణ శాఖ ఉపాధ్యక్షులు షేక్ అహ్మద్ . మొహరం పీర్ల పండుగ ఉత్సవ కమిటీ సభ్యులు మహమ్మద్ హబీబుద్దీన్ . మొహమ్మద్ సలీం మమ్మద్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



అక్షర విజేత బోనకల్ :  మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలోని కెవిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో  గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించి ఇటీవలే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రమేష్,శ్రీదేవి,సుభాని,పిఈటి మాధవరావులకు గ్రామ మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు చైర్మన్ బండి పుల్లయ్య, సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య లు ఘనంగా సన్మానించి,వీడ్కోలు పలికారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది వారికి ఆళ్లపాడు గ్రామం తరుపున హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. వారు ఎక్కడ  బోధన కొనసాగించిన అక్కడ కూడా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు అమ్మ కమిటీ చైర్మన్ సభ్యురాలు నాగలక్ష్మి విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ కోసం నారాయణ స్కూల్ విద్యార్థుల భారీ ర్యాలీ.






అక్షర విజేత చీమకుర్తి
చీమకుర్తి పట్టణంలోని నారాయణ స్కూల్ నందు “నర్చర్ ధ నేచర్” కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు భారీ ర్యాలీగా బస్టాండ్ కూడలి వద్దకు చేరుకొని ఫ్లాష్మాబ్ నిర్వహించి ప్రకృతిని ఎలా పరిరక్షించుకోవాలో ఆటపాటల ద్వారా వివరించారు. ర్యాలీ గా స్థానిక పోలీస్ స్టేషన్ ,మండల పరిషత్ కార్యాలయం ,మున్సిపల్ కార్యాలయము మరియు మండల రెవెన్యూ కార్యాలయం వద్దకు చేరుకొని సిబ్బందికి కార్యక్రమం యొక్క విశిష్టతను ప్రకృతి పర్యావరణ పరిరక్షణయొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్  రామకృష్ణ గారు మాట్లాడుతూ ప్రకృతిలో మనిషి కూడా ఒక భాగం అంతేగాని ప్రకృతి మనిషి కోసం కాదు. మనిషి శరీరం లాగానే వాతావరణానికి కూడా బ్యాలెన్స్ అవసరం కానీ ఆ సమతుల్యత నిలిపేందుకు మనిషి తనవంతుగా కృషి చేయడం ఎంతో అవసరం అని వివరించారు. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల అధికారులు మరియు సిబ్బంది విద్యార్థులను అభినందించారు.  ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపల్  రామకృష్ణ, ఉపాధ్యాయ మరియు  ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.


# వనపర్తిని క్రీడాపర్తిగా మలిచేందుకు కృషి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గౌరవ శ్రీ శివసేనరెడ్డి గారు రాష్ట్రస్థాయిలో, ఎంఎల్ఏగా  తాను నియోజకవర్గంలో క్రీడలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను, సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారులిబిశనివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి గారి పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఆయన హాజరై శివసేన రెడ్డి గారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసు నుంచి కాంగ్రెస్ పార్టీ  బలోపేతానికి తాను నిరంతరాయంగా కృషి  చేస్తూ గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి  వరకు చురుకైన పాత్ర పోషిస్తు నేడు తెలంగాణ రాష్ట్రంలోనే గౌరవప్రదమైన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టడం ఎంతో గర్వకారమని ఆయన పేర్కొన్నారు.

# జాతీయ రహదారి 167పై వెలుగని లైట్లు

### కురువ గేరి ప్రాంతంలో వీధిలైట్లు 4 నెలల   నుండి వెలగట్లేదు,పట్టించుకోని అధికారులు



అక్షర విజేత:మరికల్/ధన్వాడ:
మరికల్ మండల కేంద్రం మీదిగా  167వ జాతీయ రహదారి వెళుతున్నది. ఇట్టి జాతీయ రహదారిపై మరికల్ పెట్రోల్ బంక్ సమీపము దగ్గర నుండి కురువ గేరి వరకు సెంట్రల్ లైట్లు వెలగడం లేదు. లైట్లు వెలగకపోవడంతో ఆ ప్రాంతం అంధకారంగా మారింది. ఆ ప్రాంతం నుంచి వెళ్లే ప్రయాణికులు, టీ కొట్టు యజమానులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు, కురువ గేరి జాతీయ రహదారిపై 4 నెలల నుండి వీధిలైట్లు వెలగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జాతీయ రహదారి శాఖ మాత్రం పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారి అధికారులు లైట్లు వెలుగని దగ్గర కొత్త లైట్లు వేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో,మెగా ఉచిత కంటి వైద్య శిబిరం



అక్షర విజేత కల్వకుర్తి
జూలై   19 నుండి 27 వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలోబి ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేయబడును, అని ఈ కంటి వైద్య శిభిరం వెల్దండ మండల కేంద్రంలోని ఏ వి ఆర్   ఫంక్షన్ హాల్ నందు వెల్దండ,కల్వకుర్తి మెయిన్ రోడ్డు,నిర్వహిస్తున్నమని,బినియోజక వర్గ ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు..
ఈ కార్యక్రమంలో..ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి,  పాల్గొనరు .వీరితో పాటు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్,బీసీ సెల్ నాయకులు సైదులు,ఎస్సీ సెల్ నాయకులు శేఖర్,యువజన కాంగ్రెస్ నాయకులు,బాలరాజు,అంజి,మరిమాజి సర్పంచ్ లు, పంతుల,లక్ష్మణ్ నాయక్,నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,వెంకట్ నాయక్,వెంకట్రాం,యాదగిరి,జయంత్ రెడ్డి, గణ్య నాయక్,నగేష్,నారాయణ,ఉపేందర్,అల్లజీ,మల్లేష్,వెంకటేష్,లక్ష్మణ్,శ్రీను,రఘు,రాజు, మల్లయ్య,కొండల్ యాదవ్,రమేష్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ సరస్వతి దేవాలయ నిర్మాణానికి పదకొండు వేలు వితరణ



అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:
నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో రాయచూర్ రోడ్డుకు నూతనంగా నిర్మిస్తున్న సరస్వతి దేవి ఆలయానికి మరికల్ మండలంలోని గౌతమ్ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ కొత్తపల్లి రాజేందర్ రెడ్డి శనివారం సరస్వతి దేవి ఆలయ నిర్మాణానికి రూపాయలు 11వేలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీర బసంత్, కానుగంటి కృష్ణయ్య, నారాయణ, పి.వెంకటేష్ గౌడ్, కర్లి కృష్ణయ్య, జగదీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరణ దేవునికి ఘనంగా పూజలు నిర్వహించారు.



అక్షర విజేత పిట్లం.
కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని ధర్మారం గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ దేవునికి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామం నుండి ప్రజలందరూ బయలుదేరి చుట్టుపక్కల 11 గ్రామాల హనుమాన్ మందిర దర్శనమును చేసుకొని గ్రామంలో వరద పాశం ప్రసాదము స్వీకరించిన గ్రామస్తులు వరణదేవుని వేడుకొని విస్తారంగా వర్షాలు పడాలని వేడుకున్నారు.  శ్రీ ఆంజనేయ స్వామిని మరియు మహిళలు నిండు కలశం పెట్టి బతుకమ్మను ఆడారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామప్రజలు పాండుపాటిల్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్ ని బాధితుడికి అప్పగించిన ఎస్సై




అక్షర విజేత మోర్తాడ్ ...
బాల్కొండ గ్రామానికి చెందిన సలావుద్దీన్ అనే వ్యక్తి గత నెలరోజుల క్రితం ఫోన్ పోగొట్టుకోవడంతో శనివారం బాధితుడికి బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్ అప్పగించారు. సి.ఇ.ఐ.ఆర్. పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి పోగొట్టుకున్న సలావుద్దీన్ ఫోన్ ని తిరిగి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## దళిత యువ ఎస్సై మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



అక్షర విజేత మోర్తాడ్ . .
దళిత యువ ఎస్సై మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో గల బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద మృతి చెందిన ఎస్సై శ్రీనివాసులుకుకమ్మర్పల్లి మండల అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళుల అర్పించారు. అనంతరం సుంకరి విజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరరావు పేట మండలం ఎస్సై గా విధులు నిర్వహిస్తూన్న దళిత యువ ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ను జూన్ 30 న మహాబూబాబాద్ లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోని మృతి చెందడం జరిగింది ,దళిత యువ ఎస్సై శ్రీనివాస్ ని మానసికంగా వేధించి, హింసించిన , ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి కారకులైన సిఐ జితేందర్ రెడ్డి,కానిస్టేబుల్ సన్యాసి నాయుడు,సుభాని, శేఖర్,శివనాగరాజ్ లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి పై యుద్ధం చేసే నిజాయితీ గల ఒక పోలీస్ ఆఫీసర్ ను ఈ దుర్మార్గులు కక్ష్యపురితంగా ప్రాణాలు కోల్పోయేలా వేదించారని ఆరోపించారు.పోలీస్ వ్యవస్థ లో ఇలాంటి ఘటనలు జరగడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వం , పోలీస్ శాఖ వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రిషియా ఎస్సై భార్యకు గ్రూప్ 2 ఉద్యోగం ,5 ఎకరాల భూమిని ప్రకటించి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంబెడ్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు పాలేపు నర్సయ్య , అంబెడ్కర్ యువజన సంఘం క్రియశిలా కార్యదర్శి గుర్రం నరేష్ కార్యవర్గ సభ్యులు ,లెక్చరర్ సాయన్న, ఉప సర్పంచ్ పాలేపు చిన్న గంగారాం పత్రి రవి,బండి ఆంజనేయులు కొంటికంటి బాబు రావు నరేందర్,సన్నీ,శైలేందర్, దిలీప్,శ్రేయస్,కృష్ణమూర్తి,అనిల్,మెతు సెల్లా, కిషన్,తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన జడ్జి.... సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస్...



అక్షర విజేత/మరికల్/ధన్వాడ:
పేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను శనివారం నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాస్ అకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి విద్యార్థుల సంఖ్యను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తరగతి గదులు, మరియు వంటగది పరిసరాలను,పాఠశాల పరిసరాలను పరివేక్షించారు. వంటగదిని శు భ్రంగా ఉంచాలని అక్కడ సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేవిధంగా శ్రద్ధ తీసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్పొరేట్‌కు ధీటుగా చిలకలూరిపేట వంద పడకల ఆస్పత్రి: ప్రత్తిపాటి

## చిలకలూరిపేట వంద పడకల ఆస్పత్రిని పరిశీలించిన ప్రత్తిపాటి

## ఆస్పత్రి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులతో ప్రత్తిపాటి సమీక్ష



అక్షర విజేత చిలకలూరిపేట
కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా స్థానిక వంద పడకల ఆస్పత్రిని తీర్చిదిద్ది తీరుతామని ప్రకటించారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ముఖ్య మంత్రి చంద్రబాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ సహకారంతో పట్టణ ప్రజ ల వైద్య అవసరాలకు పెద్దదిక్కుగా ఆ ఆస్పత్రిని త్వరలోనే సకల వసతులతో అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. శనివారం చిలకలూరిపేట వంద పడకల ఆస్పత్రిని పరిశీలించిన ఆయన అన్ని విభాగాల్లోకి వెళ్లి రోగులకు అందుతున్న సేవలు, వసతుల గురించి తెలుసుకున్నా రు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. విభాగాల వారీగా సమస్యలు, ఆస్పత్రికి కావాల్సిన పరికరాలు, సిబ్బంది, ఇతర వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ చిలకలూరిపేటలో తెలుగుదేశం పార్టీ గత ప్రభుత్వంలో రూ.18.57 కోట్లు నాబార్డు నిధులతో ఈ 100పడకల ఆస్పత్రినిర్మాణం ప్రారంభించామన్నారు. చుట్టుపక్కల నుంచి వచ్చే పేదలు, చిలకలూరిపేటలో ఎక్కువ ఉండే దిగువ మధ్యతరగతి కోసమే ఈ ఆస్పత్రిని మంజూరు చేయించి నిధులు కూడా తీసుకొచ్చామని తెలిపారు ప్రత్తిపాటి. వైకాపా హయం వైఫల్యం, చేతగానితనంతో ఐదేళ్లుగా పనులన్నీ నిలిచి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఆస్పత్రికి పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది, పరికరాలు సమకూర్చక పోవడం దారుణమన్నారాయన. స్థానిక మాజీ ఎమ్మెల్యే విడదల రజినీ ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండి కూడా దీనిని పట్టించుకోలేదని వాపోయారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ఉన్న వంద పడకల ఆస్పత్రుల్లోకెల్లా చిలకలూరిపేట పట్టణ హాస్పటల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడంపైనే దృష్టి పెట్టామన్నారు. ఆస్పత్రి పరిసరాలు బావుండాలని వైద్యులకు కూడా సూచించినట్లు తెలిపారు. అవసరమైన గదులకు ఏసీ సౌకర్యం కూడా కల్పించాలని సూచించారు ప్రత్తిపాటి. ఇక్కడే వైద్యులు, సిబ్బంది కొరత ఉంటే కొంతమందిని డిప్యుటేషన్‌పై పంపించారని.. అవన్నీ చక్కదిద్దాల్సిన అవసరం ఉందన్నా. ప్రస్తుతం వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా మంచి వ్యక్తి సత్యకుమార్ యాదవ్ వచ్చారని, మంచి ఆస్పత్రిగా తీర్చిదిద్దేందుకు గాను ఆయనను ఒకసారి ఆహ్వానిస్తానని పేర్కొన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలని, వారిపై ఆర్థికభారం పడకూడదని చెప్పారు. మొదటిసారి పరిశీలనకు వచ్చిన సందర్భంగా వైద్యులు, సిబ్బంది ఇబ్బందులు ఏంటో తెలుసుకోవడం జరిగిందన్నారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో పాటు కావాల్సిన పరికరాలను కూడా సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ స్టోర్‌లో ఏసీ లేదని, తక్షణమే దాన్ని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రక్తనిధి కేంద్రానికి కావాల్సిన మౌలిక వసతులు, మ్యాన్‌పవర్ ఇవ్వాలన్నారు. జాతీయ రహదారి పక్కన ఉంది కాబట్టి ట్రామా కేర్ సెంటర్ ఉంటే ప్రమాదాల కేసులకు ఉపయోగపడుతుందన్నారు. మార్చురీ బాక్సు ఒకటే ఉందని చెప్పారని, మరో రెండు కావాలని అడిగారన్నారు. అంబులెన్స్, పోలీస్ అవుట్ పోస్ట్ కూడా ఏర్పాటు చేయాలని కోరారన్నారు. అవన్నీ పరిశీలిస్తామని చిలకలూ రిపేట వంద పడకల ఆస్పత్రిని ఉన్నతమైన ప్రాంతీయ ఆస్పత్రిగా తీర్చిదిద్దాలంటే సరిపడా వైద్యులు, సిబ్బందితో పాటు వైద్య పరికరాలను సమకూర్చాల్సిన అవసరం ఉందన్నారు. అలానే ఆరోగ్యశ్రీ స్థానంలో ఎన్టీఆర్ వైద్యం తీసుకొచ్చామని, నెల రోజుల్లో ఆరోగ్య బీమా రానుందని, చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ప్రతిఒక్కరికీ రూ.25 లక్షలతో ఆరోగ్య బీమా కూడా అతి త్వరలోనే అందిస్తామన్నారు. ఆరోగ్య బీమా వస్తే డబ్బులు లేకపోయినా ప్రతి పేదవాడు ధైర్యంగా వైద్యం పొందుతారని పేర్కొన్నారు. ఆర్థికంగా ఆలోచించే అవసరం లేకుండా ఉంటుందన్నారు.

# ఏడుపాయల వనదుర్గాభవాని మాతను దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



అక్షరవిజేత, పాపన్నపేట
శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారిని శనివారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి శశిధర్ రెడ్డి కుంకుమార్చన,తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు అమ్మావారి ఆశీర్వాదాలను,తీర్థప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారి సన్నిధిలో శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఏడు పాయల దినదినాభివృద్ది అభివృద్ధి చెందుతూ ఎల్లలు దాటేలా అమ్మవారు భక్తులను ఆకర్షిస్తోందన్నారు. స్వయంభువుగా వెలసిన ఏడు పాయల మహిమాన్వితమైన క్షేతంగా భక్తులను అలరారిస్తోందన్నారు. ప్రస్తుతం ప్రతిరోజు వేలాదిగా తరలివస్తున్న భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు కనీస మౌలిక వసతుల సదుపాయాల కల్పన చర్యలు ప్రభుత్వం తీసుకోవాల్సిందిగా శశిధర్ రెడ్డి సూచించారు. తాను మెదక్ శాసనసభ్యులు ఉన్న కాలంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కృషితో ఏడుపాయలను పర్యాటక ప్రాంతంగా గుర్తించి, రాష్ట్ర ఉత్సవంగా ప్రభుత్వం చే ప్రకటింపజేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇండియా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఏడుపాయల్లో హరిత రెస్టారెంట్ నెలకొల్పామన్నారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, ఆలయ అభివృద్ధికి కృషి చేసిన విషయాన్ని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలకులు భక్తుల సమస్యలను పరిష్కరించే దిశగా ఏడుపాయల్లో పెద్ద ఎత్తున భక్తుల విడిది కోసం కాటేజీల నిర్మాణానికి కృషి చేయాలని శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ వ్యవసాయపరంగా రైతులు తదితరులు అందరు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ అందరిని సుభిక్షంగా ఉండేలా వనదుర్గాదేవి అమ్మవారు ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు శశిధర్ రెడ్డి తెలిపారు.శశిధర్ రెడ్డి వెంట కొత్తపల్లి రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ ఎం వెంకోబా, టిఆర్ఎస్ పార్టీ నాయకులు దుర్గాదాస్ తదితరులు ఉన్నారు.

# పిల్లి వెంకటయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే



అక్షరవిజేత, దేవరకొండ
దేవరకొండ మండలంలోని ఇద్దంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కీర్తిశేషులు పిల్లి వెంకటయ్య యాదవ్ స్తూపావిష్కరణ దశదిన కర్మ,సంతాప సభ కార్యక్రమానికి హాజరై, పిల్లి వెంకటయ్య స్థూపానికి చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కుటుంబానికి ఒక్క రూపాయి అప్పు లేకుండా చేసే బాధ్యత నాది.
కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకొని ఉన్న వెంకటయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటా.ఈ గ్రామానికి ఒక్క గ్రంథాలయాన్ని నిర్మించి ఆ గ్రంథాయలం పేరు పిల్లి వెంకటయ్య స్మారక గ్రంథాలయం కు నామకరణం చేస్తానని అన్నారు.
మీ కోసం 24గంటలు సేవ చేసిన వెంకటయ్య కుటుంబానికి ధైర్యాన్ని ఇవ్వండి.
ఇద్దంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి అనే ఆశయంతో పని చేసిన వ్యక్తి వెంకటయ్య ఒక్కడే నా గెలుపు కోసం రాత్రింబగళ్ళు కష్టపడి,గెలిపించి నేడు వెంకటయ్య నా నుండి దూరం అయ్యాడు అని గుర్తు చేశారు.మీకు వెంకటయ్య ఇచ్చిన హామీలు అన్నీ తీర్చే బాధ్యత నాదే పిల్లి వెంకటయ్య పాట ఎమ్మెల్యే చేతుల మీద వాల్ పోస్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎంపీపీ నర్సింహా రెడ్డి, మహిళా విభాగం నియోజక వర్గ అధ్యక్షులు మల్ రెడ్డి శ్రీలత,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నాయిని మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు శ్రీదర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,తటికోల్ మాజీ సర్పంచ్ దనలక్మి బలనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మాజీ ఎంపీపీలు భవాని పవన్ కుమార్,బిక్కు నాయక్,సర్వయ్యా, గోవింద్, జాని యాదవ్,పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,నాగభూషణం,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య,శ్రీశైలం యాదవ్,గ్రామ ప్రజల,నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు



విజేత
ఆదివారం జూలై 14,2024






## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన శివసేనారెడ్డిని పుట్టి రాజు శాలువా కప్పి అభినందించారు.



అక్షర విజేత. రామయంపేట యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశేష సేవలను అందించిన తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ రావడానికి అహర్నిశలు కృషి చేసి తెలంగాణలో గత ప్రభుత్వం చేసే ఆరాచకాలు అన్నింటిని ఎదుర్కొని పోలీస్ కేసును భరిస్తూ నిత్యం ప్రజల అభివృద్ధి గురించి చేసినటువంటి శివసేనారెడ్డికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కల్పించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. ప్రత్యేకమైన కృతజ్ఞతలు, తెలియజేసిన శివసేనారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకుడు పుట్టిరాజు అభినందనలు శాల్వాతో సన్మానించడం జరిగింది.

## వీరాంజనేయ స్వామికి లక్ష రూపాయల విరాళం



అక్షర విజేత పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని పోతిరెడ్డిపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయానికి నూతన కోటిలింగాల శివాలయానికి వేంకటేశ్వర స్వామి ఆలయానికి , అన్నపూర్ణదేవిఅలయా నిర్మాణానికి పిట్లం గ్రామానికి చెందిన పడిగెలశ్రీనీవాస్ సెట్ మొదటిదాత గా నగదు 1 లక్ష1 రూపాయాలు విరాళంగా అందజేశారు. అలాగే నిజామాబాద్ కు చెద్దిన నర్సిలు ఇంజనేరు అన్నదానం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో తేజస్వామి భక్తులు అధిక సంఖ్యలో పోల్గొన్నారు.

## యువకుడి ప్రాణాలు తీసిన చేపల వేట.



అక్షర విజేత బోనకల్ :సరదాగా చేపలు వేటకు వెళ్లి యువకుడు మృత్యువాత పడ్డ సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.. బంధువులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బోనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మల్టి పర్పస్ వర్కరుగా విధులు నిర్వహిస్తున్న బోనకల్ గ్రామానికి చెందిన మరీదు లక్ష్మణ్ (38) రెండవ శనివారం సెలవు కావడంతో ఉదయం ఆళ్లపాడు వెళ్లే దారిలో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న నీటి మడుగులో చేపల వేటకు వల తీసుకోని వెళ్లి వల విసురుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మడుగులో పడిపోయాడు.వల చిక్కుకోవడం వలన ఊపిరి ఆడక కేకలు వేయడం తో చుట్టుపక్కల పొలాల్లో పని చేసుకొనేవారు గమనించి కోన ఊపిరి తో ఉన్న లక్ష్మణ్ ను ఆసుపత్రి కి తరలిస్తుండగా మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని బోనకల్ పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసి పంచనామా నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతదేహాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడడం హేయమైన చర్య మాజీ ఎమ్మెల్యే కాటసాని



అక్షర విజేత బనగానపల్లె, నంద్యాల జిల్లా బనగానపల్లి పట్టణంలోని మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బనగానపల్లి మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా పూర్తికాకుండానే రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ విగ్రహాలు, శిలాఫలకాల మీద దాడులు ధ్వంసం చేయడం జరిగిందని రాష్ట్ర ప్రజలు అధికారం ఇస్తే రాష్ట్రంలో చేయాల్సిన పని ఇదేనా అని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ దేనని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమం వైపు దృష్టి పెట్టకుండా కేవలం రాజకీయ కచ్చా సాధింపులకు పాల్పడడం హేయమైన చర్యలు అన్నారు. వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మీద తప్పుడు కేసులు పెట్టి కిందిస్థాయి వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఎన్నికచ్చ సాధింపు చర్యలకు పాల్పడిన కూడా వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమయం పాటిస్తున్నారని వారికి సహనం చచ్చిపోతే పరిస్థితులు వేరే విధంగా ఉంటాయని క్షేత్రస్థాయిలోనే దాడులు జరగకుండా చూడవలసిన బాధ్యత పోలీసు వ్యవస్థ మీద ఉందని అన్నారు. పార్టీలు అధికారకంలోకి వస్తే అధికారం శాశ్వతం కాదని దీని పోలీసులు గుర్తించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి మీద దృష్టిసరించాలని హితువు పలికారు.

## పలు సమస్యలపై ఎమ్మెల్యేకు డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వినతి పత్రం



అక్షర విజేత తల్లాడ: ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కామేపల్లి మండలంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిసిసిబి డైరెక్టర్ కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ వినతిపత్రం ఇచ్చారు.
ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కామేపల్లి మండలం లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఉన్నట్లుగా కోరం కనకయ్య ఇల్లందు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప గత ఐదు సంవత్సరము ల నుండి ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగలేదని,వివరించారు. రెగ్యులర్ ఎంఈఓ లేదని, రెగ్యులర్ పశు వైద్యులు లేరని, వారిని వెంటనే నియమించాలని కోరారు. కామేపల్లి లో బీసీ బాలికల వసతి గృహం నిరుపయోగంగా ఉన్నదని,దానిని ఏదైనా ప్రభుత్వ శాఖకు అప్పగించి, ఫర్నిచర్ సామాగ్రిని కాపాడాలని, ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం అందించాలని, మండల కేంద్రంలో ఒకరే ఆర్ఐ ఉండటం వలన రైతులకు ఇబ్బంది అవుతుందని, మరొక.ఆర్ ఐ ని నియమించాలని, కామేపల్లి లోని శాఖ గ్రంథాలయం కు మరమ్మతులు చేపట్టాలని, మండలంలో ప్రత్యేక ఎక్సైజ్ స్టేషన్ ని ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం లింగాలలో అద్దె భవనంలో ఉంటున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి శాశ్వత భవనాన్నిఏర్పాటు చేయాలని, 2018లో ముచ్చర్ల లో నిర్మించ బడి, నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ గృహాలని అర్హులైన పేదలకు కేటాయించాలని, సరిగా విధులు నిర్వర్తించని ఉద్యాన, మత్స్య, ఐటీడీఏ, రెవిన్యూ తదితర శాఖల ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని,ఖమ్మం నుండి కామేపల్లి మీదుగా ఇల్లందుకు, అదేవిధంగా ఇల్లందు డిపో నుండి కామేపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, కామేపల్లి పేరుపై ఖమ్మంలో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహాన్ని తిరిగి పునరుద్ధరించాలని, తదితర సమస్యలు ఉండటం వలన రైతులు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు గతంలో చేపట్టిన విధంగా తిరిగి ఎమ్మెల్యేగా ఎన్నికైన కోరం కనకయ్య చర్యలు చేపట్టాలని మల్లి బాబు యాదవ్ చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శివసేనారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అక్కి శ్రీనివాస్ గౌడ్



అక్షర విజేత పెబ్బేరు .స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం శివసేనారెడ్డిని గచ్చిబౌలి స్టేడియంలో వారి ఛాంబర్ లో పూల బొకేతో ఘనంగా సన్మానించిన వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, బుర్ర మోని రాములు యాదవ్, కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ గత ఐదు సంవత్సరాలలో తెలంగాణా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నో పోరాటాలు చేసి పార్టీ అధిష్ఠానం మేరకు ఈ పదవితో గౌరవం కల్పించినందుకు వనపర్తి జిల్లా తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నాము. రాబోవు కాలంలో వనపర్తికి ఇంకా కొన్ని పదవులు తెచ్చి వనపర్తి అభివృద్ధికి అందరూ సహకరించవలసిందేనని అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## గున్ముక్ల ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మాన సభ...



అక్షర విజేత/మరికల్/ధన్వాడ: ధన్వాడ :నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని కున్మకుల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఇక్కడ ఇన్ని రోజులు విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేశానని అన్నారు. బదిలీపై ఇక్కడికి వచ్చిన నూతన ఉపాధ్యాయులు కూడా విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని వారు అభిప్రాయపడ్డారు. అదేవిధంగా గ్రామంలో తమకు సహకరించినటువంటి తల్లిదండ్రులకు గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాము కాటుకు గురైన ముగ్గురు విద్యార్థులు వాళ్ళని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు.



అక్షర విజేత గద్వాల్ బ్యూరో జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయం వెనుక ఉన్న అర్బన్ రెసిడెన్షియల్లో చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు పాము కాటుకు గురయ్యారని తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది వైద్యులను సంప్రదించగా విద్యార్థులకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో నరేష్ గణేష్ పాల్గొన్నారు...

## పెద్ద ఏడికి పాఠశాలలో చోరీ.....
## పట్టింపు లేని ప్రధాన ఉపాధ్యాయుడు



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా తన పాఠశాలలో దొంగతనం జరిగితే ఆ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యకు పరిష్కారం మార్గం వెతుక్కో వలసిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తనకు ఏమీ అవసరం లేదని చేతులు ఎత్తివేయడం వెనుక మత్తులాబు ఏమిటో తెలిసి రావడం లేదు.. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా ఉన్నత పాఠశాలలో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి కంప్యూటర్లు చోరీకి పాల్పడ్డారు, రెండు కంప్యూటర్లు తో పాటు రెండు టేబుల్లను కూడా దొంగలు ఎత్తుకుపోయినట్లు తెలుస్తుంది. ఈ విషయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేయవలసి ఉండగా ఫిర్యాదు చేయకపోవడంతో దొంగతనం కేసును దాచిపెట్టే ప్రయత్నం సాగుతుంది. దొంగతనం జరిగినప్పుడు సంబంధిత ప్రధానోపాధ్యాయుడు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది కానీ, ప్రధానోపాధ్యాయుడు బాధ్యత పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాలలో జరిగిన దొంగతనంపై గ్రామస్తులకు గాని, పోలీసులకు గాని సమాచారం అందలేదు. కానీ మద్నూర్ ఏఎస్ఐ పాఠశాలకు వచ్చి జరిగిన దొంగతనం తీరును పరిశీలించి వెళ్ళి పోయారు. ఈ విషయంపై పత్రికా విలేకరులు ఏఎస్ఐ ను వివరణ కోరగా తమకు పాఠశాల నుంచి ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో కేసు నమోదు చేయలేదని వెల్లడించారు. పాఠశాలలో జరిగిన దొంగతనం పై ప్రధాన ఉపాధ్యాయుడు ఇంత నిర్లక్ష్యం చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆయన పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ముగ్గురు స్పాట్ డెడ్
## ఆటోను ఢీకొన్న లారీ ముగ్గురు మృతి



అక్షర విజేత వాజే డు
మండల కేంద్రానికి సమీపంలో గల 163 జాతీయ రహదారిపై హైవే ట్రీట్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది మండల కేంద్రానికి సమీపంలో గల 163 జాతీయ రహదారిపై హైవే ట్రీట్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది ఏటూర్ నాగారం వైపు వస్తున్నా వో కంటైనర్ లారి ఆటోని ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చందడం జరిగింది ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో ఏటూర్ నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది మృతులు వాజేడు మండల కేంద్రానికి చెందిన కాకర్లపూడి సత్యనారాయణ రాజు, అతని భార్య సత్యవతి, ఆటో డ్రైవర్ తలండి నాగరాజు.గా గుర్తించడం జరిగింది ఏటూర్ నాగారం వైపు వస్తున్నా వో కంటైనర్ లారి ఆటోని ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చందడం జరిగింది ఇద్దరికీ తీవ్ర గాయాలు కావడంతో ఏటూర్ నాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది మృతులు వాజేడు మండల కేంద్రానికి చెందిన కాకర్లపూడి సత్యనారాయణ రాజు, అతని భార్య సత్యవతి, ఆటో డ్రైవర్ తలండి నాగరాజు.గా గుర్తించడం జరిగింది

## అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా,శోభాయమానంగా శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర
### హరే కృష్ణ, హరే రామ నామస్మరణతో మార్మోగిన రాయికల్ పట్టణం



అక్షర విజేత,రాయికల్:
రాయికల్ పట్టణంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీజగన్నాథస్వామి రథయాత్రను శనివారం అంగ రంగ వైభవంగా కన్నుల పండుగగా రమణీయ అలంకారణలతో శోభాయమానంగా శ్రీ స్వామివారి రథయాత్ర ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగడి బజార్ లో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రను మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు స్వామివారి రథం ముందు రోడ్డును ఊడ్చి పుష్పలంకరణ చేసి రథయాత్రను ప్రారంభించారు. శ్రీ జగన్నాథ స్వామిరథయాత్రలో భక్తులు హరే కృష్ణ హరే కృష్ణ హరే రామ హరే రామ అంటూ భక్తి పారవశ్యంతో భజన చేస్తూ స్వామివారి రథాన్ని లాగారు. ఈ రథయాత్ర అంగడి బజార్ నుండి గాంధీ చౌక్,శివాజీ చౌక్ ప్రధాన రహదారుల గుండా శ్రీ చెన్నకేశవనాథ సూర్యనారాయణ స్వామి గుడికోట దేవాలయం వరకు కొనసాగింది. ప్రత్యేక పూజల అనంతరం మహారతి, ప్రసాద వితరణ చేశారు. శోభయాత్రలో మహిళలు, భక్తులు నృత్యాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయికల్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) టి.అశోక్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు,రథయాత్ర కమిటీ సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయి రైల్వే స్టేషన్ వద్ద రెండు మృతదేహాలు
### హత్య చేసిపడేశారా? రైలు నుండి జారిపడ్డారా?
### మిస్టర్‌గా మృతదేహాలు.





అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి రైల్వే స్టేషన్ వద్ద రెండు మృతదేహాలను శనివారం పోలీసులు గుర్తించారు. రైల్వే ట్రాక్ పక్కనగల మురికి కాలువలో రెండు మృతదేహాలు వ్యక్తులై గుర్తించారు. వీరు రైలు నుంచి జారిపడి చనిపోయి ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతుండగా, మరొకపక్క మృతదేహాల వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో అనుమానాలకు తావు కల్పిస్తుంది. ఎవరైనా హత్య చేసి ఇక్కడ పడేసి ఉంటారని అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. మృతదేహాల వద్ద ఎలాంటి సమాచారం దొరకకుండా చేశారంటే తప్పకుండా ఇది హత్య జరిగినట్లే అని అనుమానాలు వ్యక్తమవు తున్నాయి . ఈ రెండు ముతదేహాలపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపితే అసలు విషయాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి నిజామాబాద్ రైల్వే ఎస్ ఐ సాయిరెడ్డి ఆదేశాల మేరకు, కామారెడ్డి రైల్వే ఎస్ ఐ తావు నాయక్ ఘటన స్థలానికి చేరుకున్నారు

## రైతు చుట్టాలపై అవగాహన సదస్సు....




అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
పేట జిల్లా ధన్వాడ మండలంలోని కంసాన్పల్లి, యమ్మోన్పల్లి , గున్ముక్ల గ్రామాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులు రైతు చట్టాలపై గ్రామస్తులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాలు ,నకిలీ ఎరువులతో, పంట నష్టం జరిగితే ఫిర్యాదు చేయవచ్చని రైతులకు సూచించారు .విత్తనాలు తీసుకున్న రైతులు విధిగా రసీదు పొందాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ సేవరత్న అవార్డు అందుకున్న డాక్టర్ పేట భాస్కర్

అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి
జాతీయ స్థాయి సామాజిక ఉద్యమ నేత తెలంగాణ ఉద్యమకారుడు కోరుట్ల పట్టణానికి చెందిన ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ జాతీయ స్ఫూర్తి సేవరత్న అవార్డును అందుకున్నారు.. శనివారం హైదరాబాద్ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో కనుల పండుగగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో అతిరథమహారథుల చేతుల మీదుగా జాతీయ స్ఫూర్తి సేవరత్నా అవార్డు అందుకున్నారు.ఈసందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల ప్రజాఉద్యమాల జీవన ప్రయాణంలో మరుపురాని జ్ఞాపకంగా ఈ జాతీయ సేవరత్న అవార్డు నా గుండె అరల్లో భద్రపర్చుకుంటానని మరింత ఉత్సాహంతో ప్రజాగొంతుకగా ఉద్యమిస్తామన్నారు. స్ఫూర్తి సర్వీసెస్ సోసైటి ఇండియా ఎన్జీవో సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ తో పాటు పాల్గొన్న అతిథులకు పేట భాస్కర్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి.....
### డి.ఎస్.పి లింగయ్య....



అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ :
పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని డిఎస్పీ లింగయ్య అన్నారు. శనివారం నారాయణపేట డిఎస్పి కార్యాలయంలో మక్తల్ ,కోస్గి సర్కిల్ సిఐ, ఎస్ఐ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు .కేసులు త్వరగా పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. గుట్కా,జెరద, అమ్మకాలు జరగకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు, అదేవిధంగా పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సర్కిల్, మక్తల్ సర్కిల్ సీఐ ,ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సయ్యద్ అన్వర్ జన్మదిన వేడుకలు.



అక్షర విజేత నసురుల్లాబాద్
నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజున ఎక్స్ రోడ్ వద్ద వ్యాపార నేత శ్రీ శివ సాయి సిమెంట్ బ్రిక్స్ ఆధ్వర్యంలో సయ్యద్ అన్వర్ కు ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ దాది మల్లేష్ ముదిరాజ్ సయ్యద్ అన్వర్ మిత్రుడికి శాల్వా సన్మానం చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రియమైన మిత్రుడు సయ్యద్ అన్వర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ సాయి సిమెంట్ బ్రిక్స్ ప్రొప్రైటర్ దాది మల్లేష్ ముదిరాజ్ గోపాల్ నవీన్ పడమటి రాకేష్ మైనార్టీ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,